నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
మంగళవారం జనవరి 30, 2024 www.navatelangana.com

నేడు కోవిడ్ మాట్రిస్ డే



- ఐఎంఎ నీలగిరి అధ్యక్షులు డాక్టర్ అనిత రాణి

నవతెలంగాణ-నల్గొండటౌన్

కోవిడ్ సమయంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రజలకు వైద్య సేవలు అందించి ప్రాణాలు కోల్పోయిన డాక్టర్లకు సంతాప దినంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జనవరి 30న కోవిడ్ మాట్రిస్ డే గా ప్రకటించిందని ఐఎంఎ నీలగిరి అధ్యక్షులు డాక్టర్ అనిత రాణి సోమవారం తెలిపారు. దేశంలో కోవిడ్ సమయంలో ప్రజలకు సేవలు అందించి ప్రాణ త్యాగం చేసి ప్రాణాలు అర్పించిన వైద్యులకు నీలగిరి ఐఎంఎ సంతాపం తెలుపుతుందని అన్నారు. సందర్భంగా నల్గొండ జిల్లాలో వృత్తిలో మృతి చెందిన డాక్టర్లకు నీలగిరి ఐఎంఎ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఐఎంఎ భవనంలో సంతాపం ప్రకటిస్తామన్నారు. మృతిచెందిన డాక్టర్ల కుటుంబ సభ్యులకు నీలగిరి ఐఎంఎ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆమె పేర్కొన్నారు.

ఇసుక లారీల తనిఖీ

నవతెలంగాణ-నకిరేకల్



తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని టీఎస్ఎండీసీ సిబ్బంది ఇసుక లారీలను సోమవారం తెల్లవారు జామున నకిరేకల్ వద్ద తనిఖీలు నిర్వహించారు. లారీలకు సంబంధించి ఇసుక ధృవీకరణ పత్రాలను తనిఖీ చేశారు. ఇందులో ఎలాంటి అక్రమ రవాణా లేదని అధికారులు నిర్ధారించారు.

కిట్లు సరే.. డబ్బులేవీ..?



- ప్రభుత్వాస్పత్రిలో చెకప్‌ల కోసం వేచి ఉన్న గర్భిణులు
- మూడేళ్ల నుంచి కేసీఆర్ కిట్ నిధులు విడుదల బంద్
- కిట్లు ఇస్తున్నప్పటికీ.. డబ్బులు ఇవ్వని రాష్ట్ర ప్రభుత్వం
- కొత్త ప్రభుత్వంలో నిధులు విడుదల చేయాలని డిమాండ్

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచడం, భ్రూణ హత్యలను నివారించడం కోసం గత ప్రభుత్వం 2017 సంవత్సరంలో కేసీఆర్ కిట్ పథకం ప్రవేశపెట్టింది. ఈ పథకంలో భాగంగా శిశువుకు అవసరమైన వస్తువులను అందించడంతో పాటు.. ఆడశిశువు జన్మిస్తే రూ. 13వేలు, మగ శిశువు జన్మిస్తే రూ. 12వేల చొప్పున ఆర్థికసాయం అందించారు. 2021 ప్రారంభం వరకు పథకం బాగానే నడిచినా.. ఆ తర్వాత నుంచి ఇప్పటివరకు గర్భిణులు, బాలింతలకు ఆర్థిక సాయం అందడం లేదు. నిధులు విడుదల చేయకపోవడంతో జిల్లాలో రూ.కోట్లల్లో బకాయిలు పేరుకు పోయాయి. ప్రస్తుతం ప్రభుత్వం మారి.. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పెండింగ్ బకాయిలను విడుదల చేయాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. మొదటి కాన్పుకు సంబంధించిన పీఎం మాతృ వందన యోజన కింద రూ.5వేల వరకు వస్తుండగా.. దాన్ని గత ప్రభుత్వం రెండు డెలవరీలకు కూడా ఇచ్చేలా పథకాన్ని రూపొం దించి సాయాన్ని పెంచింది. ఈ క్రమంలో ప్రభుత్వా స్పత్రుల్లో ప్రసవాలు పెరగడంతోపాటు.. ఏఎన్‌సీ (యాంటినెంటల్ చెకప్)తో, ఫుల్ ఇమ్యూనైజేషన్ కూడా బాగా పెరిగింది. ప్రైవేటు ఆసుపత్రుల్లో ప్రసవా లు తగ్గిపోయాయి. అయితే మూడేళ్లుగా ఈ పథకం కింద నిధులు విడుదల కాకపోవడంతో మళ్లీ పూర్వ స్థితి వచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రస్తుత ప్రభుత్వం కేసీఆర్ కిట్‌కు బదులు పేరు మార్చి.. ఎంసీహెచ్ కిట్లను అందజేస్తుండగా.. నిధుల విడుదలపై మాత్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పవచ్చు.

రూ. కోట్లలో నిధులు పెండింగ్..

ఈ పథకం కింద ఆడపిల్ల పుడితే రూ. 13వేల చొప్పున, మగపిల్లాడు పుడితే రూ. 12వేల చొప్పున అందజేస్తారు. అవి కూడా నాలుగు విడతల్లో అందజేస్తారు. గర్భనిర్ధారణ జరిగిన తర్వాత రెండు ఏఎన్‌సీ చెకప్‌లు చేసుకుని.. రిజిస్ట్రేషన్ పూర్తయితే మొదటి విడతగా గర్భిణుల ఖాతాలో రూ. 3వేలు డిపాజిట్ చేస్తారు. ఆ తర్వాత ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవం చేసుకుంటే.. మగపిల్లాడు పుడితే రూ. 4వేలు, ఆడపిల్ల పుడితే రూ. 5వేల చొప్పున డిపాజిట్ చేస్తారు. 2021 తర్వాత అది కూడా పూర్తిగా ఆగిపోయింది. నల్లగొండ జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఇప్పటివరకు 3,630,196 మంది గర్భిణీ స్త్రీలు ప్రసవం చేసుకున్నారు. కానీ గత ప్రభుత్వం 2,73,162 మంది గర్భిణీలకు మాత్రమే కెసిఆర్ కిట్టునగదు అందింది. 90 లక్షల 34 వేలమంది నగదు కోసం ఎదురుచూస్తున్నారు. జిల్లాల్లో దాదాపు రూ. 117 కోట్ల 44 లక్షలు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే కొత్త ప్రభుత్వం ఈ విషయంపై తొందరగా దృష్టి పెట్టాలని మహిళలు కోరుతున్నారు.

పూర్వ స్థితి వచ్చే ప్రమాదం..

ప్రభుత్వాస్పత్రులపై నమ్మకం పెంచడం, ప్రసవాలు పెరగడం, తద్వారా శిశు మరణాలను తగ్గించడం కోసం ఈ పథకం రూపొందించగా.. మొదట్లో ప్రభుత్వాస్పత్రులకు వెళ్లడానికి గర్భిణులు జంకారు. ఆ తర్వాత సౌకర్యాలు మెరుగుపడటం, జిల్లాల్లో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు కూడా ఏర్పాట య్యాయి. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా ఎన్‌హెచ్‌ఎం (నేషనల్ హెల్త్ మిషన్) కింద భారీగా నిధులు విడుదల చేయడంతో ఒకప్పుడు ప్రైవేటులో ఎక్కువగా ఉండే ప్రసవాలు.. ప్రస్తుతం ప్రభుత్వాస్పత్రుల్లోనే ఎక్కువగా జరుగుతున్నట్లు గణంకాలు చెబుతున్నాయి. ప్రభుత్వం ఇచ్చే సాయం వివిధ దశల్లో ఇవ్వడం వల్ల ఏఎన్‌సీ చెకప్ చేసుకునేవారి సంఖ్య మొదటి, ఫుల్ ఇమ్యూనేజషన్ చేసుకునేవారి సంఖ్య కూడా భారీగా పెరిగింది. ఒకవేళ ఏఎన్‌సీ చెకప్ చేసుకుని, డెలవరీ ప్రైవేటులో చేసుకున్నప్పటికీ.. డెలవరీ మినహా మిగతా అన్నింటికీ మహిళల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి. దీనివల్ల శిశు మరణాలు భారీగా తగ్గిపోయాయి. పలు సందర్భాల్లో అన్ని రాష్ట్రాల కంటే దేశంలో ఏఎన్‌సీ, డెలవరీల్లో, చైల్డ్ మోర్టాలిటీని నివారించడంలో రాష్ట్రం ముదుంజలో కొనసాగింది. ప్రస్తుతం కూడా ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాలు ఎక్కువగానే జరుగుతున్నప్పటికీ.. నగదు బదిలీలాంటి పథకాలు ఉండటం వల్ల ఇంకా మెరుగైన వైద్యసేవలు మహిళలు పొందడానికి అవకాశం ఉంటుంది. లేకపోతే ఏఎన్‌సీ, ఇమ్యూనైజేషన్‌కు ప్రభుత్వం కంటే ప్రైవేటుకు మొగ్గుచూపే అవకాశం ఉంది. దీనివల్ల ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడటంతోపాటు.. ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.



బీజేపీ విధానాలపై ప్రతిఘటనకు పూనుకోవాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మలవీరారెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని, ప్రభుత్వ వైఫల్యాలపై చార్జి సీటు ప్రకటిస్తూ లక్షలాది కుటుంబాల నుండి ఇంటింటికి సంతకాలను సేకరించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి కోరారు. సోమవారం పట్టణంలోని నర్ర రాఘవరెడ్డి భవనంలో నకిరేకల్, కేతేపల్లి, శాలిగౌరారం మండలాల యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ 10 సంవత్సరాల కాలంలో కార్మికులను, ఉద్యోగులను, సామాన్య ప్రజలను మోసం చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, రైల్వేలు, బ్యాంకులు, బొగ్గు గనులు, విద్యుత్, పెట్రో ఉత్పత్తులు వంటి వాటిని ప్రవేటికరణ చేస్తూ కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడాన్ని వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 16న జరిగే జాతీయ సమ్మెకు కార్మికులు, ఉద్యోగులు, పెద్ద ఎత్తున మద్దతు పలికి పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఒంటెపాక వెంకటేశ్వర్లు, నాయకులు తాడ్వాయి రాములు, సూరారపు వీరయ్య, మెరుగు రామచంద్రం, భవన నిర్మాణ సంఘం జిల్లా నాయకులు వెంకన్న, ముత్తమ్మ, కుమార్, మల్సూరు, సైదులు, నాగార్జున, సతీష్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబానికి సీపీఐ(ఎం) సంతాపం

నవతెలంగాణ-నల్గొండటౌన్

మిర్యాలగూడ మండలం నందిపాడు గ్రామానికి చెందిన మహేష్ కుటుంబం విజయవాడ దైవదర్శనానికి వెళ్లి వస్తుండగా మిర్యాలగూడ సమీపంలో ఘోరరోడ్డు ప్రమాదం జరిగి ఐదుగురు మరణించడం, ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో విషమంగా ఉన్నది. మృతుల కుటుంబానికి సంతాపం, తీవ్ర ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్టు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

వాటర్ డిస్పెన్సర్ బహూకరణ

నవతెలంగాణ-నకిరేకల్



స్థానిక నకిరేకల్ పట్టణంలోని గ్రంథాలయంలో సందర్శకుల త్రాగునీటి కోసం కీశే.వంటెపాక కళ్యాణ్ చక్రవర్తి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు బహుకరించిన వాటర్ డిస్పెన్సర్‌ను నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ్ చక్రవర్తి పేరు మీద వారి కుటుంబ సభ్యులు సేవాకార్యక్రమాలు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బహుకరణ దాత వంటెపాక తిరుపతయ్య, కుటుంబ సభ్యులు టి.నర్సింహమూర్తి, లైబ్రేరియన్ వి.రవికుమార్, రిటైర్డ్ లైబ్రేరియన్ కాటేపల్లి శ్రీరాములు, వంటెపాక నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ మున్సిపాలిటీకి కొత్త చైర్మెన్

- అవిశ్వాసం నెగ్గి కైవసం చేసుకుంటున్న తొలి మున్సిపాలిటీ



నవతెలంగాణ-నల్గొండటౌన్

నల్లగొండ మున్సిపాలిటీకి వచ్చే నెల 5న కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి చైర్మెన్‌గా ఎన్నిక కానున్నాడు. బి ఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో మున్సిపల్ చైర్మన్ గా పనిచేసిన మందడి సైదిరెడ్డి పై అవిశ్వాస తీర్మానం పెట్టిన విషయం తెలిసిందే. 48 ఓట్లు ఉన్న కౌన్సిల్ లో 42 మంది కౌన్సిలర్ల మద్దతుతో కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం నెగ్గింది. ఆ వెంటనే బుర్రి శ్రీనివాస్ రెడ్డి చైర్మన్ గ ఎన్నిక కావాల్సి ఉండగా కొన్ని చట్టపరమైన సమస్యలు ఎదురుకావడంతో ఆలస్యం అయ్యింది. వైస్ చైర్మన్ గా ఉన్న అబ్బగోని రమేష్ గౌడ్ ఎన్నికల ముందు కాంగ్రెసులో చేరడంతో ఆయనకు ఇంచార్జ్ చైర్మన్గా బాధ్యతలు అప్పజెప్పారు. ఇప్పుడు ఆ చట్టంలో స్పష్టత రావడం తో మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు ఎలక్షన్ కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వచ్చేనెల 5వ తేదీన కలెక్టర్ అధ్యక్షతన నూతన చైర్మన్ ను ఎన్నుకోనున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆశీస్సులతో బుర్రి శ్రీనివాస్‌రెడ్డికి నల్లగొండ మున్సిపల్ చైర్మన్ పదవి దక్కనుంది.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి:ఎమ్మెల్యే

నవతెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి



తెలంగాణ ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం ఉమ్మడి మండలంలోని పిఏ పల్లి, అజ్మాపురం, దుగ్యాల, గనిపల్లిలో ఉపాధి హామీ పథకం నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా అభయహస్తం పథకంలోని ఆరు గ్యారంటిలలో రెండింటిని అమలు చేసిందని, మిగత వాటిని త్వరలోనే అర్హులైన వారికి అందిస్తుందన్నారు. మండలంలోని మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వై వల్లప రెడ్డి, జెడ్పీటీసీ ఎ.శోభారాణి, వైస్ ఎంపీపీ ఎ.సరితానర్సింహ్మా, సర్పంచులు గోర్ల సైదమ్మ, ఆదిరాల నగేష్, నర్రావుల జయమ్మలచ్చిరెడ్డి,ఎం.అంజిరెడ్డి, శీలం శేఖర్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వీరబోయిన యల్లయ్య యాదవు, యంపీటీసీలు పిల్లి సత్యశ్రీ, వై మధుసుదన్ రెడ్డి, ఎ.వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీఓ వి.మోహన్ రెడ్డి, ఎంఆర్‌ఓ శ్రీనివాస్ రావు, ఎంఈఓ తరి రాము, నాయకులు కె గోవర్ధన్ రెడ్డి, నెర్మటి సతీష్ రెడ్డి, ప్రజాప్రతినిదులు, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

లారీ టైర్ కిందకు దూసుకెళ్లిన బైక్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



రోడ్డు క్రాస్ అవుతున్న లారీ టైర్ కిందికి బైక్ పడి పెను ప్రమాదం తప్పిన ఘటన సోమవారం కొండమల్లేపల్లి పట్టణంలో చోటుచేసుకుంది. స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద సాయంత్రం ఐదు గంటల సమయంలో దేవరకొండరోడ్ నుంచి ఓ లారీ ఒడ్ల లోడుతో నల్లగొండ రోడ్డు వైపు క్రాస్ అవుతున్న సమయంలో అదే సమయంలో రోడ్డు పైన కారు నిలిపి ఉండడంతో లారీ బైకు క్రాస్ అవుతున్న సమయంలో ఒకసారిగా బైకు లారీ టైర్ కిందికి పడిపోవడంతో వెంటనే గమనించిన లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో ప్రమాదం తప్పినట్లు అయింది. ఇది చూసిన స్థానికులు ఒకసారిగా ఊపిరి పీల్చుకున్నారు. స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద నిత్యం రద్దీతో ఉండడంతో రోడ్లకు ఇరువైపులా వాహనాలు ఎక్కడబడితే అక్కడ ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలు రోడ్లపై నిలపడంతో ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉంది.



గ్రామాల అభివృద్ధి లక్ష్యం..

ఎమ్మెల్యే వేముల వీరేశం
75 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ : నార్కట్ పల్లి

ప్రజా సంక్షేమం గ్రామాల అభివృద్ధి లక్ష్యామని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మండల పరిధిలోని అక్కినపల్లి, చిప్పలపల్లి, చిన్న తుమ్మల గూడెం, తొండై యి, , మాంద్ర, నై బాయి, నార్కట్ పల్లి ఏపీ లింగోటం, కొండపాక గూడెం, గ్రామాల్లో 75 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక వసతుల కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుండుగోని యాదగిరి గౌడ్, పంచాయతీ ఏఈ పాలమోహన్, సర్పంచులు మాదాసు చంద్రశేఖర్, దాసరి రాజు, బింగి కొండయ్య, దొండ సౌమ్య రమేష్, నరేందర్ రెడ్డి, స్రవంతి, మల్లేష్, నూకల శంకర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య, ఎంపీటీసీలు పాశం శ్రీనివాస్ రెడ్డి, ఉంద్రా భాగ్యమ్మ, మాజీ జెడ్పిటిసి అలుగుబెల్లి రవీందర్ రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, నాయకులు బండ సాగర్ రెడ్డి, అలుగుబెల్లి వివేకానంద రెడ్డి, సట్టు సత్తయ్య , వడ్డే భూపాల్ రెడ్డి, గడ్డం పశుపతి, నడిగోటి శేఖర్, నర్సిరెడ్డి శంకర్ పాశం గోపాల్ రెడ్డి యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

- ఎస్పీ చందన దీప్తి

నవతెలంగాణ-నల్గొండటౌన్



పోలీసులు చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని నల్లగొండ ఎస్పీ చందనా దీప్తి హెచ్చరించారు. ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

ఆశాలు 16న దేశవ్యాప్త సమ్మెకు సిద్ధం కావాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-నల్గొండటౌన్

బీజేపీ అనుసరిస్తున్న కార్పొరేట్ మతతత్వ నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఫిబ్రవరి 16న ఇచ్చిన దేశ వ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌కు ఆశ వర్కర్లు సిద్ధం కావాలని యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఆశా వర్కర్స్ నల్గొండ జిల్లా విస్తృత సమావేశం సోమవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో జిల్లా అధ్యక్షురాలు డి మహేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్రానికి ముందు ఆ తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే కుట్రపన్ని ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు గిట్టుబాటు ధరల చట్టం వ్యవసాయ కార్మికుల అని దినాల పెంపు 600 కూలి నిత్యవసర వస్తువుల ధరలు తగ్గింపు, దేశంలో ఉన్న 140 కోట్ల మంది ప్రజల ప్రయోజనాల కోసం జరుగుతున్న ఈ దేశభక్తియుత సమ్మెలో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఆశ వర్కర్లు తమ హక్కుల కోసం పోరాడుతున్నప్పుడు తమ మద్దతిచ్చి తమ అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కరిస్తామన్న కాంగ్రెస్ ఆశలకు ఇచ్చిన18వేల కనీస వేతనాన్ని అమలు చేయాలని ఇతర సమస్యల్ని పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తవిటి వెంకటమ్మ,బి అనూష,జి.విమల,టీ పార్వతమ్మ,కోరే లలిత,ఆర్ శైలు,ప్రేమలత,వసంత, సిహెచ్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్రంలోని వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీలు, ఆశ్రమ పాఠశాలలకు సంబంధించి గత సంవత్సర కాలంగా పెండింగ్‌లో ఉన్న మేస్ చార్జీలు, స్కాలర్షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్ లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్ లు డిమాండ్ చేశారు. పెండింగ్ స్కాలర్షిప్ లు, రియంబర్స్మెంట్లను విడుదల చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, వసతి గృహాలు, గురుకులాలు, కెజిబివిలు, ఆశ్రమ పాఠశాలకు సంబంధించి మెస్ బిల్లులు సమారు 6,300 కోట్లు పెండింగులో ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వనికి అనేక సందర్భాల్లో విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని, గత ప్రభుత్వం పెంచిన మెస్ ఛార్జీలు కూడా క్షేత స్థాయిలో అమలు కావడం లేదని ఆరోపించారు. బిల్లులు విడుదల కాకపోవడంతో వార్డెన్లు అప్పులు తీసుకుని వచ్చి హాస్టల్స్ నడుపుతున్నారని దీనివల్ల పేద విద్యార్థులు చదువుకుంటున్న వసతిగృహాలకు నాణ్యమైన భోజనం, వసతి కల్పించడం లేదని ఆవేదన చెందారు. అంతేకాకుండా గత ఆరు సంవత్సరాల నుండి రాష్ట్రంలో 7200కోట్ల స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల కాలేదని, అనేక సార్లు ఉద్యమాలు చేసినా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, 14 లక్షల మంది విద్యార్థులు తమ ఫీజులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే ప్రస్తుత ప్రభుత్వం బకాయి బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ హరిచందన దాసరికి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఆఫీస్ బేరర్స్ కుర్ర సైదా నాయక్, బుడిగ వేంకటేష్, కోరె రమేష్, రవీందర్, జగదీష్ ,వీరన్న సాయి,చందు ,సంపత్, చేతన్, రెహమన్, రాము, నవీన్, విజయ్ మణిశర్మ కళ్యాణ్, నాగరాజుతదితరులు పాల్గొన్నారు.

అధికారం లేక పిచ్చెక్కి తిరుగుతుండ్రు

- రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ-నకిరేకల్

పదేళ్ల అధికారం అనుభవించి ప్రస్తుతం అధికారం లేక బీఆర్ఎస్ నాయకులు పిచ్చెక్కి మాట్లాడుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విమర్శించారు. సోమవారం మండలంలోని తాటికల్ గ్రామంలో గ్రామపంచాయతీ భవనంతో పాటు సిసి రోడ్ల నిర్మాణం, నరసింహపురం, మోదినిగూడెం, మరూరు, వల్లభాపురం గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాయమాటలతో అధికారాన్ని అనుభవించిన బిఆర్ఎస్ నేడు అధికారం లేక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని దుయ్యబట్టారు. ఏడు లక్షల కోట్ల అప్పు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, ఇంటికో ఉద్యోగం లేకపోగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయలేదన్నారు. టిఆర్ఎస్ అహంకారపూరిత విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తగిన బుద్ధి చెప్పడంతో అధికారం దూరమైందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా సంక్షేమ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. రానున్న పార్లమెంటు ప్రాదేశిక స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, బచుపల్లి గంగాధర్ రావు, గాదగోని కొండయ్య, సర్పంచులు పగడాల సైదులు, వలిశెట్టి స్వప్న, మాలే నవీన్, జయమ్మ మల్లెబోయిన, ఎంపీటీసీ దాసరి వీరార్జున్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మిర్యాల చంద్రశేఖర్, నాయకులు నకిరేకంటి ఏసు పాదం, నరేందర్, ఎండిఓ రమేష్ దీన్‌దయాల్ పాల్గొన్నారు.

ఫిబ్రవరి 16న దేశ వ్యాప్త గ్రామీణబంద్



నవతెలంగాణ-మిర్యాలగూడ

కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐసీటీయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నర్రా ప్రతాప్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని యాద్గార్ పల్లి గ్రామంలో ఆ సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం ధీరావత్ మోహన్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అమలుచేస్తున్న కేంద్ర పాలకుల మొండివైఖరి నశించాలన్నారు.చారిత్రాత్మక రైతు ఉద్యమ సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని, రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దశాబ్ద కాలంలో కేంద్ర పాలకుల పాలనలో పేదరికం పెరిగిపోయిందని, నిరుద్యోగ సమస్య, అధిక ధరలు విపరీతంగా పెరిగినాయన్నారు. ప్రజల సంపదను ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడానికి కంకణం కట్టుకున్నారని ఆరోపించారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26 వేలివ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను నాలుగుకోడ్‌లుగా మార్చి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. అనంతరం ఆ సంఘం నల్లగొండ జిల్లా నూతన అధ్యక్షులుగా వల్లమల్ల ఆశీర్వాదం, ప్రధాన కార్యదర్శిగా ధీరావత్ మోహన్‌నాయక్, ఉపాధ్యక్షులుగా అమరారపు చిన్న మల్లయ్య, పొలకట్ల లచ్చయ్య, సహాయ కార్యదర్శిలుగా గడ్డి వీరయ్య,గోపాల్ దాస్ సైదులు, ఆర్గనైజింగ్‌సెక్రెటరీగా దైద వెంకటయ్య,కోశాధికారిగా రామాంజ జ్యోతి 23 మందితో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, శేఖర్, లక్ష్మయ్య ,లాలు, శ్రీను,ఉప్పలమ్మ, లింగమ్మ, గురువయ్య, రాజు,ఆదిలక్ష్మీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

నాంపల్లి : నాంపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశం ఆద్యంతము ప్రజా పతినిధులకు, అధికారులకు ఎలాంటి వాద ప్రతివాదనలు లేకుండా సాదాసీదాగా జరిగింది. సర్పంచుల పదవీకాలం రెండు రోజులలో ముగియనుండగా ఈ సమావేశం చివరి సర్వసభ్య సమావేశం కావడంతో ఎంపీపీ, జెడ్పీటీసీలు సర్పంచులను పూలమాలలు, శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె శేషకుమార్, తహసీల్దార్ గుగులోతు దేవసింగ్, ఇరిగేషన్ డీఈ జానునాయక్, ఏఈ సతీష్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ సతీష్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామచంద్రయ్య, మిషన్ భగీరథ ఏఈ అభిషేక్, ఎలక్ట్రిసిటీ ఏఈ శివ ప్రసాద్‌రెడ్డి, మండల విద్యాధికారి గురువారావు, ప్రభుత్వ వైద్యులు ఇక్బాల్, ఉద్యానవన అధికారి శ్వేత, ఏఈఓ అనూష, సర్పంచులు మునగాల సుధాకర్‌రెడ్డి, బాసిపాక రాములు, అంగిరేకుల పాండు, బల్గూరి విష్ణువర్ధన్ సాగర్, అబ్బనబోయిన చంద్రమౌళి యాదవ్, దామెర యాదగిరి, కోరె హేమలత యాదయ్య, నాగులవంచ శ్రీలత నరేందర్‌రావు, మెగావత్ నీలా రవి నాయక్, పోగుల దివ్య గోవర్ధన్‌రెడ్డి, సభావత్ కేస్లీ, దండిగ అలివేలు నరసింహ, అందుగుల కవిత యాదయ్య, గుండెబోయిన మైసమ్మ నారాయణ, ఎంపీటీసీలు బెక్కం రమేష్, అన్నెపాక సరిత, సుజాత, కో ఆప్షన్ సభ్యులు ఎస్‌కె అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

పార్థివదేహానికి నివాళి

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలపరిధిలోని వెలిదండ గ్రామంలో సీపీఐ(ఎం) నాయకుడు శీలం రాములు అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భౌతికాయానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమట్ల వెంకటేశ్వరరావు ఎర్రజెండా కప్పి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. రాములు వ్యవసాయ సామాజిక కుటుంబంలో పుట్టినప్పటికీ తన నమ్మిన సిద్ధాంతం కోసం చివరిదాకా ఎర్రజెండాకే తుది కంట వరకు పనిచేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ఎస్‌కె.యాకుబ్, మండల కమిటీ సభ్యులు యనాల సోమయ్య, మాజీ ఎంపీటీసీ సుశీల, అంబటి భిక్షం ,సత్యనారాయణ, రాజేష్ పాల్గొన్నారు.



రమేశ్‌ను పరామర్శించిన చల్లా తేజ

నవతెలంగాణ-మద్దిరాల

మండలపరిధిలోని కుక్కడం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గొండ్యాల రమేష్ తల్లి కొమరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.వారి కుటుంబసభ్యులను భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ నాయకులు చల్లా తేజ సోమవారం పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అనంతరం గ్రామంలోని యువకులకు క్రికెట్ కిట్‌ను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలనాయకులు మద్దెల భిక్షపతి, మాన్‌సింగ్,రాములుగౌడ్, మల్లం సతీష్,ముక్కాల నాగరాజు, ప్రదీప్,యాకయ్య, పశుల అశోక్, కోడి కుమార్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




యాప్ అంటే ఎందుకంత భయం

- జిల్లాలో లోకేషన్ ఆదారిత హాజరుకు యాప్ రూపకల్పన
- ఇప్పటికే కలెక్టరేట్‌లో అమలు
- త్వరలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటుకు కార్యచరణ
- ఈ యాప్ ను వ్యతిరేఖిస్తున్న ఓ ఉద్యోగ సంఘం
- వ్యక్తిగత ప్రైవసీ పేరుతో అడ్డుకునేందుకు ప్రయత్నం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రజలకు పాలన చేరువ చేసేందుకు ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా అక్కడక్కడ అధికారులు అందుబాటులో ఉండటం లేదనే విమర్శలు నిత్యం వస్తూనే ఉన్నాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉండేలా చేసేందుకు బయోమెట్రిక్ విధానం తీసుకొచ్చిన యంత్రాల పనితీరు సరిగా లేక పోవడం, అధికారులు వేలిముద్రవేసి అందుబాటులో ఉండకపోవడం వంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఫీల్డ్ విజిట్‌లకు వెళ్ళే అధికారులు, సిబ్బందికి బయోమెట్రిక్ విధానం వల్ల ఇబ్బందులు ఎదురువుతున్నాయి. వీటిని అధిగమించడానికి జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు సాంకేతికతను ఉపయోగించుకొని జిల్లాలో యాప్ ఆదారిత అటెండెన్స్‌కు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా సూర్యాపేట డిస్ట్రిక్ అటెండెన్స్ మేనేజ్ మెంట్ యాప్‌ను తీసుకొచ్చారు.ఈ యాప్‌ను ఇటీవలే కలెక్టరేట్‌లో ప్రారంబించారు. త్వరలో జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అమల్లోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో యాప్‌పై ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకు ఉద్యోగులకు శిక్షణ ఇచ్చారు. కాగా ఈ యాప్‌పై ఓ ఉద్యోగ సంఘం వ్యతిరేఖతను చూపుతుంది.



ఈ యాప్‌తో అటెండెన్స్..

జిల్లాలో పని చేస్తున్న ఉద్యోగులు తమ హాజరును ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకునేలా డిస్ట్రిక్ అటెండెన్స్ మేనేజ్‌మెంట్ యాప్‌ను రూపొందించారు.ఉద్యోగి ముందు తాను పనిచేస్తున్న కార్యాలయం లోకేషన్ నుంచి ఎంప్లాయ్ ఐడీ ద్వారా యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఈ ఐడి ట్రెజరీ కార్యాలయంతో అనుసంధానం చేయబడుతుంది. ఉద్యోగులు కార్యాలయానికి వచ్చినప్పుడు ఒక సారి 'చెక్ ఇన్', కార్యాలయం నుంచి వెళ్లినప్పుడు మరోసారి 'చెక్ అవుట్' యాప్‌లో నమోదు చేసుకోవాలి.ఈ విధంగా నమోదు చేస్తే ప్రతి రోజు ఉద్యోగి ఎన్ని గంటలలు పని చేసింది, నెలలో ఎన్ని సెలవులు తీసుకున్నది యాప్‌లో కనబడుతున్నది.చెక్ ఇన్, చెక్ అవుట్ కొట్టే సమయంలో మాత్రమే లోకేషన్ పడుతుంది.మిగిలిన సమయంలో యాప్ లోకేషన్ ట్రేజ్ అయ్యే అవకాశం లేదు. ఇక ఫీల్డ్ విజిట్‌లో ఉన్న ఉద్యోగులు ఫీల్డ్ నుంచి చెక్ ఇన్, చెక్ అవుట్ నమోదు చేసే అవకాశం ఇచ్చారు. ఇంకా ఉద్యోగులు అవసరం మేరు మార్పులు చేసే అవకాశం ఉన్నది. ప్రస్తుతం ఈ యాప్ ఆధారిత అటెండెన్స్ ట్రయల్ కలెక్టరేట్‌లో అమలు చేస్తున్నారు.

ఉద్యోగులకు భయమెందుకో..

యాప్ ఆదారిత హాజరు అనగానే కొందరు ఉద్యోగుల్లో భయం పుటుకొస్తుందని అర్థం అవుతున్నది.సమయంతో సంబంధం లేకుండా.. పని సమయం కంటే ఎక్కువగా సమయం విధులు నిర్వహిస్తున్నామని.. యాప్ అటెండెన్స్ పేరుతో ఇబ్బందులకు గురి చేయవద్దని కొందరు సిబ్బంది ఇటీవల జిల్లా కలెక్టర్‌ను కలిసి పిర్యాదు చేశారు. కాగా జిల్లాలో యాప్ ఆదారిత అటెండెన్స్ గురించి కలెక్టరేట్‌లో పని చేస్తున్న కొందరు సిబ్బందిని సాక్షి పలుకరించగా యాప్‌తో తమకు అంతగా ఇబ్బంది లేదని తెలుపుతున్నారు. అయితే విధుల్లో సమయ పాలన పాటించని వానే కావాలని వ్యతిరేకిస్తున్నారని, పని సమయం కంటే ఎక్కువగా పని చేస్తున్న ఉద్యోగులు ఉంటే యాప్‌లో నమోదు అవదని కాబట్టి మరింత మంచి వచ్చే అవకాశం ఉన్నదే తప్ప నష్టం లేదంటున్నారు.వ్యక్తి గత ప్రైవసీ పేరుతో...

ఇప్పటికే తాము వాడుతున్న సెల్ పోన్‌లో అనేక రకాల యాప్‌లు ఉన్నాయని, ఈ అటెండెన్స్ యాప్‌కు స్పేస్ కష్టమని, డేటా బ్యాలెన్స్ తమకు అదనపు భారమని, ఫోన్లు, సిమ్‌లు ప్రభుత్వం కొని ఇచ్చినవి కావని, ఈ యాప్ ద్వారా తమ వ్యక్తి గత ప్రైవసీకి భగం కలిగే అవకాశం ఉందని అంటున్నారు.అయితే యాప్ ద్వారా వ్యక్తిగత ప్రైవసీకి ఎలాంటి భంగం కలుగదని యాప్ రూపొందిన ఇంజనీరు తెలిపుతున్నారు. ఇదీల ఉంటే వారు ఆరోపిస్తున్న వాదనలు సిల్లీగా ఉన్నాయనే విమర్శలు వస్తున్నాయి. నిత్యం ఉపయోగించే సోషల్ మీడియా యాప్‌లు, బ్యాంకింగ్ యాప్‌ల వల్ల కొల్పోని ప్రైవసీ ఈ యాప్‌తో ఏలా కొల్పోతుందనే వాదన వినిపిస్తోంది. వాట్సప్, పెస్‌బుక్, యుటూబ్‌లు చూసేందుకు డేటా ఉంటది కాని రోజుకు రెండు సార్లు వేసే అటెండెన్స్‌కు ఎందుకు ఉండదని కేవలం సమయపాలన తప్పించుకోవడానికి ఈ వాదనలు వస్తున్నాయన్న విమర్శలు న్నాయి. కాగా స్మార్ట్ పోన్ లేని సిబ్బందికి మాత్రం కాస్త భారం తప్పదంటున్నారు.

31న త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు

- సుధా బ్యాంకు చైర్మెన్ మీలా మహదేవ్, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డిగణేష్

నవతెలంగాణ-సూర్యాపేట

సుధా బ్యాంక్ 24 వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 31న స్థానిక త్రివేణి ఫంక్షన్ హాల్ లో సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించే 21వ త్యాగరాజ ఆరాధన ఉత్సవాలకు ప్రజలు, బ్యాంకు ఖాతాదారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సుధా బ్యాంకు చైర్మెన్ మీలా మహదేవ్, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సుధాబ్యాంకు ఆవరణలో త్యాగరాజ ఆరాధన ఉత్సవాల కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. భానుపురి సాంస్కృతిక వైభవానికి సుధా బ్యాంకు ఆధ్వర్యంలో ప్రతి యేటా నిర్వహించే త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు అద్దం పడతాయన్నారు. సుధాబ్యాంకు 24వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 31న బ్యాంకు ఖాతాదారుల సమావేశంతో పాటు బ్యాంకు వ్యవస్థాపక చైర్మెన్ మీలా సత్యనారాయణ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించినట్టు తెలిపారు.ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు సూర్యాపేట మారుతి విద్యానికేతన్ విద్యార్థుల కళా ప్రదర్శనలు ఉంటాయన్నారు.ఈ త్యాగరాజ ఆరాధన ఉత్సవాల్లో భాగంగా ప్రముఖ గాయని, అన్నమాచార్య భవన వాహిని ట్రస్టు చైర్మెన్ పద్మశ్రీ డాక్టర్ శోభరాజును సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డిలు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కళాభిమానులు ఖాతాదారులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని త్యాగరాజ ఆరాధన ఉత్సవాలను విజయవంతం చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు పోనుగోటి నిర్మల, కమలేకర్ శంకర్ లాల్, కెక్కిరేణి చంద్రశేఖర్, ఏపూరి శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ ఎస్‌ఐగా పెరిక రవీందర్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

పెన్‌పహాడ్ ఎస్‌ఐగా పెరిక రవీందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు.ప్రజల భాగస్వామ్యంతో శాంతిభద్రత పరిరక్షణకు పాటుపడతానని తెలిపారు.ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా గతంలో ఎస్‌ఐగా పనిచేసిన నర్సింగ్ వెంకన్నగౌడ్ సూర్యాపేట సీసీఎస్‌కు బదిలీపై వెళ్లారు.



అనతి కాలంలో గొప్ప ఆర్డీఓగా పేరుగాంచడం అభినందనీయం

నవతెలంగాణ-కోదాడరూరల్

ఉన్నత కాలంలో గొప్ప ఆర్డీఓగా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవడం అభినందనీయమని రెవరెండ్ డాక్టర్ వి యేసయ్య అన్నారు.సోమవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఉత్తమ ఆర్డీవో జిల్లా కలెక్టర్ ద్వారా అవార్డు అందుకున్న ఆర్డీవో సూర్య నారాయణ ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.ఆర్డీఓగాచార్జి తీసుకున్న నాటి నుండి అన్ని శాఖల వారిని కలుపుకుంటూ అందరిలో ఒకడిగా ఉంటూ అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించుటలో చక్కటి ప్రతిభను కనబరిచి అనతికాలంలోనే ఉత్తమ ఆర్డీవోగా_ కలెక్టర్ ద్వారా అవార్డు అందుకున్న ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు. డిసెంబర్లో జరిగే క్రిస్టియన్ కార్యక్రమాలను కూడా ఘనంగా నిర్వహించి క్రైస్తవుల మన్ననలను పొందినారని ప్రశంసించారు. ఇంకా అత్యున్నతమైన పదవులను ఆయన అలంకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పాస్టర్లు , రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

- మరొకరికి గాయాలు

నవతెలంగాణ-కోదాడ రూరల్

ఆటో బైక్ ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన అనంతగిరి మండలం తమ్మర బండపాలెం వద్ద అనంతగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చేసుకుంది.అనంతగిరి ఎస్సై అనిల్‌రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం అనంతగిరి మండలం బొజ్జగూడెంతండాకు చెందిన ధరావత్ బాలాజీ తండ్రి పార్శ్య వయస్సు (53) తన వ్యవసాయ పనుల నిమిత్తం తన ద్విచక్ర వాహనంపై కోదాడకు వచ్చి తిరిగి వెళుతున్న క్రమంలో మధ్యాహ్నం సుమారు 03:15 గంటల సమయంలో మార్గమధ్యలో తమ్మర వద్దకు రాగానే ఖమ్మం నుండి కోదాడ వైపు వస్తున్న ఆటో బైకును ఢీకొట్టడంతో బైక్ పై వెళ్తున్న బాలాజీ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటో డ్రైవరు దాసోజు నాగేంద్ర బాబుకు తీవ్రగాయాలు కావడంతో మెరుగనే చికిత్స కోసం ఖమ్మంలోని ఓ ప్రయివేట్ వైద్యశాలకు తరలించారు. మృతుడి భార్య నీలాబాయి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



డీటీపీ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం డెమోక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్యాలెండర్,డైరీలను మండల నోడల్ అధికారి దామెరశ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జి.ఆనందభాస్కర్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వంలో విద్యారంగం 9 ఏండ్ల పాటు నిరాదరణకు గురైందన్నారు. నూతన ప్రభుత్వం విద్యారంగ,ఉపాధ్యాయ సమస్యలపై దృష్టి సారించి వెంటనే పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా బదిలీ ప్రమోషన్‌లు, పీఈటీ,భాషా పండిట్‌ల అప్‌గ్రేడేషన్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.జీఓ 317లో నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు.నూతన డీఎస్సీ ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు న్యాయం చేయాలని కొరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గూడా.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గుడిపాటి.నరేష్, సీనియర్ టీచర్స్ ఉమారాని,శ్రీలత , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అర్వపల్లి ఎస్‌ఐగా మహేంద్రనాథ్

నవతెలంగాణ-అర్వపల్లి

అర్వపల్లి ఎస్సైగా మహేంద్రనాథ్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు.ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ బి.అంజిరెడ్డి బదిలీపై వెళ్లగా ఆయనస్థానంలో సూర్యాపేట టౌన్ వన్ నుండి బదిలీపైఅర్వపల్లి వచ్చారు.శాంతిభద్రత పరిరక్షణకు ప్రజలంతా సహకరించాలన్నారు.



స్పెల్ విజార్డ్ పోటీలో స్పందనకు ప్రథమ బహుమతి

నవతెలంగాణ-అర్వపల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి స్పెల్ విజార్డ్ పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిమ్మాపురంకు చెందిన 9వ తరగతి విద్యార్థిని గుండ గాని స్పందన ప్రథమ బహుమతి గెలుచుకుంది .ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినిని ఉపాధ్యాయ బృందం అభినందించింది. అదేవిధంగా పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు వి కృష్ణయ్య విద్యార్థినికి వెయ్యి రూపాయల నగదు బహుమతిని అందజేసి అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చాంప్లా నాయక్ తో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పట్టాలు రావాలంటే పోరాటం చేయాల్సిందే

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లిరాములు

నవతెలంగాణ-మునగాల

ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసిన ప్రతి ఒక్కరికి పట్టా హక్కులు రావాలంటే పోరాటాల ద్వారానే సాధ్యమవుతుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అన్నారు.ఇళ్ల పట్టాల కోసం సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ఆ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలకేంద్రంలో ఐదు దశాబ్దాల కింద సీపీఐ(ఎం) పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయించిందని గుర్తుచేశారు.నాటి నుంచి నేటివరకు ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఒక్క ఇంట్లోనే తండ్రీకొడుకులు కాపురాలు చేస్తున్నారని తెలిపారు.ఇరుకుగా గుడిసెలోనే నాలుగు కుటుంబాలు జీవనం చేయడం బాధాకరమన్నారు.మండలకేంద్రంలో 491 సర్వే నెంబరు ,ప్రభుత్వ భూమిలో పేదలకు గుడిసెలేసుకున్నారని తెలిపారు.గుడిసెలు వేసిన వారందరికీ పట్టా హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.ధనవంతులు ఆక్రమించుకున్న భూములన్ని రెవెన్యూ యంత్రాంగం చిత్తశుద్ధితో బయటికి తీయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు కొందరు పెద్దలు ఆక్రమిస్తే అధికార యంత్రాంగం వారికి సపోర్ట్ చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా కలెక్టర్ జోక్యం చేసుకొని పేదల కోసం కేటాయించిన భూమిలో పట్టా హక్కులు కల్పించి ఇందిరమ్మ గృహాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.అంత కు ముందు పార్టీ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు పెద్దప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు దేవరం వెంకట్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరె రామకృష్ణారెడ్డి, కిన్నెర వె కన్నగడ్డం వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తొగటివేలాద్రి,గట్టు శ్రీను, సాలె రవి, గోవిందు,లక్ష్మమ్మ పాల్గొన్నారు.



నిరుపయోగంగా మిషన్‌భగీరథ ట్యాంకులు

నవతెలంగాణ-చిలుకూరు

గత ప్రభుత్వ హాయాంలో తాగునీటి సమస్య పరిష్కారానికి నిర్మించిన మిషన్ భగీరథ పథకంలో భాగంగా మండలవ్యాప్తంగా 27 ట్యాంకులను నిర్మించారు.అందులో కొన్ని ట్యాంకులు నిరుపయోగంగా ఉన్నాయి.మండలవ్యాప్తంగా నిర్మించిన 27 ట్యాంకులను నామమాత్రమైన పనులతో మాత్రమే నిర్మించారు.కొన్ని గ్రామాలలో ట్యాంకీలు నుండి వాటర్ లీకేజీ కావడం కొన్ని ట్యాంకీలకు మిషన్ భగీరథ పథకం పైపుల కనెక్షన్ ఇవ్వకపోవడంతో నిరుపయోగంగా మారాయన్న విమర్శలు వినవస్తున్నాయి. మండలంలోని మాధవ గూడెం,బేతవోలులలో నిర్మించిన ట్యాంకులు, మండల కేంద్రమైన చిలుకూరులో నిర్మించిన రెండు ట్యాంకులు ప్రస్తుత పరిస్థితులలో నిరుపయోగంగా మారాయి. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ట్యాంకులు నాటి నుండి నేటి వరకు 20 ఏండ్లవుతున్నా చెక్కుచెదరకుండా ఉండడంతో మిషన్ భగీరథ పైపులైన్ల కనెక్షన్ అందించడంతో సంపూర్ణంగా పనిచేస్తున్నాయని ప్రజలు తెలిపారు.మండలవ్యాప్తంగా మిషన్ భగీరథ పథకంలో భాగంగా నిర్మించిన ట్యాంకులు నాణ్యతగా పటిష్టంగా లేవని ఏ టైంలో అయినా ప్రమాదం జరిగే అవకాశం ఉన్నదని ఆయా గ్రామాల ప్రజలు తెలియజేస్తున్నారు.



మూడు ట్యాంకులకు మరమ్మతులు చేపట్టాం
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

తాను మండలంలో బాధ్యతలు చేపట్టి రెండేండ్లవుతుంది.ఇప్పటివరకు మూడుట్యాంకుల నుండి నీరు లీకేజీ అవుతుండగా మరమ్మతులు చేయించా.

మిషన్‌భగీరథ పైపుకు మరమ్మతులుచేపట్టిన అధికారులు

- 'నవతెలంగాణ'వార్తకు స్పందన

నవతెలంగాణ-చిలుకూరు

'మిషన్ భగీరథ పైపు లీకు కావడంతో కలిసితమవుతున్న నీరు' అనే శీర్షికన 'నవతెలంగాణ'ప్రచురితమైన వార్తకు సోమవారం అధికారులు స్పందించారు.జేసీబీ సహాయంతో పైపులైన్ ఉన్నంత వరకు మట్టిమొత్తం తీసివేసి నూతనపైపులైన్‌ను ఏర్పాటు చేశారు.దీంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు.



కేజీబీవీ పాఠశాలను అన్నివిధాల అభివృద్ధి చేస్తా

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు ఎలాంటి సహాయ సహకారాలకైనా స్ప్రెడ్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ ముందుంటుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట మండల పరిధిలోని ఇమాంపేట కేజీబీవీ స్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంజనీరింగ్ చదివి అమెరికా లాంటి దేశాలకు వెళ్లకుండా పేదప్రజలకు సేవ చేస్తూ.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.స్ప్రెడ్ ఇండియా ద్వారా 30 ఏండ్లుగా దాదాపు అవసరమున్న ప్రతిపాఠశాలలో అనేక రకాల వసతులు కల్పించామన్నారు. 130 మంది విద్యను అభ్యసించే ఈ పాఠశాలలో కనీస వసతులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారికి అత్యవసరంగా ఉన్న నీటి సమస్యను తీర్చేందుకు వాటర్‌ట్యాంకులను వారం రోజుల్లో నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు.వీటితో పాటు విద్యార్థులకు కావాల్సిన స్టడీ మెటీరియల్స్, అన్ని గదులకు సరిపడా ట్యూబ్ లైట్స్ విద్యార్థులు చదువుకునే బెంచీలకు కలర్స్ వేయిస్తామన్నారు. కేజీబీవీలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి పరిష్కారం అయ్యేవిధంగా కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యాక్రమంలో 48 వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న, స్ప్రెడ్ ఇండియా నిర్వాహకులు రమేష్‌బాబు, వల్లపట్ల దయానంద్, మాజీ కౌన్సిలర్ తండు శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు పిల్లల రమేష్‌నాయుడు, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.



జిల్లా గ్రంథాలయ బడ్జెట్ రూ.3 కోట్లు

- ఆమోదించిన అదనపు కలెక్టర్ ప్రియాంక

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లా గ్రంథాలయ సంస్థ సూర్యాపేట 2024-25బడ్జెట్ రూ.3 కోట్లతో జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియంక ఆమోదించారు.సోమవారం బడ్జెట్ అంచనాలపై ఆధ్వర్యంలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధీనంలో పబ్లిక్ రీడింగ్ రూమ్స్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని గ్రంథాలయాలలో కావాల్సిన పుస్తకాలు, ఫర్నీచర్,భవనాలు మరమత్తులు చేపట్టాలని తెలిపారు.జిల్లాలోని పాఠకుల అభిరుచులకు అనుగుణంగా పుస్తకాలను కొనుగోలు చేసి గ్రంథాలయ పాఠకులకు అందుబాటులో ఉంచడానికి ఆదేశించారు.ఈ సమావేశానికి జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య,జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్,జిల్లా కార్యదర్శి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కేవీ.సీతారామశాస్త్రి, ఉద్యోగులు ఎంబీ రంగారావు ఎమ్మెస్ శ్రవణ్‌కుమార్, కె.విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



కష్టపడి చదివితే సాధించలేనిదంటూ ఉండదు

నవతెలంగాణ-తుంగతుర్తి

విద్యార్థులు ఆంగ్లం అంటే భయపడకుండా సాధన చేస్తే ఆంగ్ల భాషపై పట్టు సాధించవచ్చని మండల ఇంగ్లీష్ ఫోరం కన్వీనర్ ఎల్లబోయిన కృష్ణవేణి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్పెల్ విజార్డ్స్, డ్రామా అనే అంశాలపై హైస్కూల్ విద్యార్థులకు కాంపిటీషన్ నిర్వహించి ఇంగ్లీష్ భాష నేర్చుకోవాల్సిన ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ మేరకు ఆమె మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యార్థులు ఇంగ్లీష్‌పై ఆసక్తిని పెంచుకోవాలని, తద్వారా చక్కగా ఇంగ్లీష్‌లో మాట్లాడవచ్చున్నారు.అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌తో పాటు ఆంగ్ల ఉపాధ్యాయులు సురేందర్,సంధ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
మంగళవారం | జనవరి 30, 2024 | www.navatelangana.com

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-భువనగిరి రూరల్



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ భాస్కర రావు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అయన ప్రజల నుండి 22 దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ శాఖ 7, జిల్లా ఉపాధి కల్పన శాఖ 4, పోలీస్ 3, మున్సిపాలిటీ, జిల్లా పంచాయతీ, పంచాయతీ రాజ్, నీటి పారుదల, వైద్య శాఖ, అటవీ శాఖ, డిపిఆర్ఓ, రోడ్లు భవనాల శాఖ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, సూపరింటెండెంట్ నాగేశ్వరా చారి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు అండగా ఉంటా

నవతెలంగాణ-భువనగిరిరూరల్



మత్స్యకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని వీరవెల్లి గ్రామానికి చెందిన మత్స్య సహకార సంఘం అధ్యక్షులు సోకం రాజశేఖర్, ఉపాధ్యక్షులు బీమరి మశ్చేందర్, ప్రధాన కార్యదర్శి సోకం వేమనకృష్ణలు ఎమ్మెల్యేని కలిసి మత్స్యకార కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఆర్థిక సాయం కావాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి రూ.2 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. చెరువులోకి కలుషిత నీరు చేరడంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

బీజేపీని ఓడించడమే దేశభక్తుల కర్తవ్యం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

రానున్న సాధారణ ఎన్నికల్లో బీజేపీని ఓడించడం నిజమైన దేశభక్తుల కర్తవ్యంగా తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. సోమవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో పద్మావతి ఫంక్షన్ హాలులో ఎండి పాషా, దండ అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన పట్టణ విస్తృతస్థాయి సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు గడుస్తున్నా రాజ్యాంగ విలువలను ప్రజల యోగక్షేమాలను మరిచి ప్రభుత్వ పథకాల అమలును నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ అధికారంలో ఆర్థిక పురోగతి మరిచి కార్పోరేట్ సేవ చేస్తుందని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం ప్రభుత్వ వాటాలను ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పడం అనేక రకాల ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని వారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో అనేక రకాల సమస్యలు ఉన్నాయని వీటి మీద సిపిఎం పార్టీగా దశల వారి కార్యక్రమాలు చేపట్టి ప్రజాసమస్యలను పరిష్కారం చేసే దిశగా సిపిఎం నాయకత్వం ముందుండాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ వీరితోపాటు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి, పట్టణ కార్యదర్శి బండారు నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు అవ్వారు రామేశ్వరి, గడ్డం వెంకటేష్ నాయకులు ఈర్లపల్లి



ముత్యాలు, గుండు నరసింహ,ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, ఉష్కాగుల శ్రీనివాస్, ఎర్ర ఉషయ్య, చేకూరి ఈదయ్య,స్వామి, రమేష్, గోశిక స్వామి, జయమ్మ యాదమ్మ మల్లేష్, ప్రకాష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహసీల్దార్, ఎస్ఐ

నవతెలంగాణ-రాజపేట

నిజం చెబుతాం తెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్‌ను సోమవారం రాజపేట తహసీల్దార్ దామోదర్ యాదవ్, ఎస్ఐ సుధాకర్ రెడ్డి వేర్వేరుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాన్ని నిష్పక్షపాతంగా వార్తలు రాస్తూ సమాజంలో సమూల మార్పులకు నాంది పలుకుతున్న నిజం చెబుతాం తెలుగు దినపత్రిక మరిన్ని శిఖరాలు చేరుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్,నిజం రిపోర్టర్ మీస వెంకటేశం,కాంగ్రెస్ పార్టీ నాయకులు వస్పరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలో గోల్డ్ మెడల్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

బెంగళూరులో ఈనెల 27,28 లో జరిగిన జాతీయస్థాయి టైక్వాండో పోటీలలో చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన ట్రినిటీ హైస్కూల్లో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి బి సిద్ధార్థకు గోల్డ్ మెడల్ సాధించాడని పాఠశాల డైరెక్టర్ వి మంజుల సోమవారం తెలిపారు. మా పాఠశాల విద్యార్థికి గోల్డ్‌మెడల్ రావడం చాలా సంతోషంగా ఉందని మంజుల పాఠశాల విద్యార్థికి తల్లిదండ్రులకు ప్రత్యేక సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేవీబీ కృష్ణారావు టైక్వాండో స్పోర్ట్స్ క్లబ్ ఎస్.శివసాయి, బి.హేమంత్ సంతోషం వ్యక్తం చేశారు.



పేదలందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలంలోని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించి 5 లక్షలు ప్రభుత్వం మంజూరు చేయాలని తాహసిల్దార్ హరికృష్ణకు వినతి పత్రం సోమవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా నిరుపేదలకు ఎక్కడ ఇళ్లస్థలాలు గాని ఇళ్ల నిర్మాణం గానీ చేపట్టలేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలను నిజమైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్,5 లక్షలు,ఇళ్ల స్థలాలు కట్టించి ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం చౌటుప్పల్ మండల కమిటీ ప్రధాన కార్యదర్శి బొజ్జ బాలయ్య ఎం. సాలయ్య,మీసాల శ్రీను,యాట బాలరాజు,బోయ యాదయ్య తదితరులు ఉన్నారు

జాతీయ స్థాయి పోటీల్లో ఐరిస్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-బొమ్మలరామారం

స్పీడ్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇటీవల చెన్నైలో జరిగిన రోలర్ స్కేటింగ్ జాతీయస్థాయి పోటీల్లో బొమ్మలరామారం మండలంలో యావపూర్ ఐరిస్ విద్యార్థులు రోలర్ స్కేటింగ్ పోటీలో విద్యార్థులు సత్తాచాటారు.పోటీల్లో కనబరిచినందుకు బంగారు,వెండి పతకాలు గెలుచుకున్నారు.5వ తరగతి డి,హర్ష భరణి, తేజ,6వ తరగతి సంతోష్,9వ తరగతి మనోజ్ పథకం సాధించారు.అనంతరం డైరెక్టర్ సేత్ మాట్లాడుతూ...రోలర్ స్కేటింగ్‌లో చిన్నారులు చిచ్చరపిడుగులే..కాళ్లకు స్కేటింగ్ షూ కట్టుకుని బరిలోకి దిగారంటే పథకాలూ పరుగులు పెట్టాల్సిందే అని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రుద్ర లక్ష్మి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

నీటిఎద్దడి సమస్యను పరిష్కరించిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని హనుమాన్ నగర్ చర్చి ఆవరణలో 17వ వార్డులో మంచినీటి సౌకర్యం కొరకు ఏర్పాటు చేసి బోరుబావిని సోమవారం మున్సిపల్ చైర్మన్ శ్రీవెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. చైర్మన్ మాట్లాడుతూప్రజలు నీటి కొరతతో చాల ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొన్నది అని అన్నారు. 17 వ వార్డు కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్ జలదాతగాముందుకు వచ్చి తన సొంత నిధులతో బోరు ఏర్పాటు చేయడం జరిగినది.ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చేసిన కౌన్సిలర్ లక్ష్మణ్ గౌడ్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే విధంగా ఇంకా దాతలు ముందుకు వచ్చి నీటి కొరత సమస్య ఎక్కడైతే ఉంటుందో ఆయా వార్డులలో ప్రజలకు సహకరించి ఎవరైనా దాతలుగా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ బాబా షరీఫ్, బండమీది మల్లేష్, వార్డ్ ఆఫీసర్ కాలినీ ప్రజలు పాల్గొన్నారు.

విద్యారంగం పట్ల నిర్లక్ష్యం తగదు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

విద్యారంగంపై పాలకుల నిర్లక్ష్యం తగదని, రాష్ట్రంలో పెండింగ్ ఉన్న డైట్ బిల్లులు, స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ వనం రాజు అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి, అనంతరం విద్యారంగ సమస్యలపై జిల్లా అదనపు కలెక్టర్ ఏ భాస్కరరావుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ వసతిగృహాలు, గురుకులాలు, కెజిబివిలు, యూనివర్శిటీలకు గత జూన్ నుండి డైట్ బిల్లును ప్రభుత్వం విడుదల చేయలేదని, తక్షణమే డైట్ బిల్లును విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న 7,200 స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలని, అద్దె భవనాలలో నడుస్తున్న గురుకులాలు, కెజిబివిలు, సంక్షేమ వసతిగృహాలకు నూతన భవనాలు నిర్మించాలని వారన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. అన్ని రంగాల్లో విద్యారంగం వెనుకబడి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తాము భావిస్తున్నట్టు తెలిపారు. ప్రధానంగా రాష్ట్రంలో నడుస్తున్న సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, కెజిబివిలు, ఆశ్రమ పాఠశాలలు, కళాశాల వసతిగృహాలకు మెస్ బిల్లులు పెండింగ్ ఉన్నాయి. ఎస్టీ డిపార్ట్మెంట్ కళాశాల వసతిగృహాలకు జూన్ నుండి, ఎస్.సి. డిపార్మెంట్ లో సెప్టెంబర్ నుండి మెస్ బిల్లులు పెండింగ్ ఉన్నాయి. గత ప్రభుత్వం పెంచిన మెస్ ఛార్జీలకు ఇప్పటికీ జీవో ఇవ్వలేదు. 2015 నాటి ధరలకనుగుణంగా ఇంకా పాత మెనూ అమలు అవుతుంది. ప్రభుత్వం ఎస్.సీ, బిసి హస్టల్స్ కు ఇస్తున్న కాస్మోటిక్ ఛార్జీలు విద్యార్థులకు 65/-రుపాయాలు, విద్యార్థినీలకు -100/- సరిపోవడం లేదని, ఎస్టీ హస్టల్స్ కు ఇస్తున్న ఆయిల్, సబ్బులు కూడా సరిపోడవం లేదని, వీటిని పెంచి ఇవ్వాలని వారన్నారు. ఈ ప్రభుత్వం అయినా విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను చైతన్యపరిచి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా రాజు వేముల నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి చింతల శివ, జిల్లా కమిటీ సభ్యులు ఈర్ల రాహుల్, వేముల జ్యోతి బస్సు, పుట్టల ఉదయ్, ఈర్ల కార్తీక్ యంబాడి సాయినాథ్, అఖిల ఉమామహేశ్వరి, శ్రీలత శ్వేత, ఎండి ఫర్దీన్, నరేందర్ వంశీ భాస్కర్, శంకర్, అజయ్ విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రతి పల్లెను అభివృద్ధి పథంలో నడిపిస్తాం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట



తెలంగాణలోని ప్రతి పల్లెను అభివృద్ధి పథంలో నడిపించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి అవగాహనతో పాలనను సాగిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం మండలంలోని రామన్నపేట నూతన గ్రామపంచాయతీ గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించి, అందరివాడలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కొత్తగూడెం గ్రామ గ్రామపంచాయతీ నూతన భవనానికి, సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, నిధాన్ పల్లి గ్రామ గ్రామపంచాయతీ నూతన భవన సముదాయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ పాలకవర్గం పదవీకాలం ముగుస్తున్నందున, మండలంలోని రామన్నపేట, నిధాన్ పల్లి, కొత్తగూడెం గ్రామపంచాయతీ సర్పంచులను, ఉప సర్పంచ్ లను, వార్డు సభ్యులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లాల్ బహదూర్, జడ్పీటీసీ ఉన్న లక్ష్మీజగన్మోహన్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, సర్పంచులు గోదాసు శిరీషా పృథ్వీరాజ్, చిల్లర కైలాసం, గుత్త నరసింహారెడ్డి, ఎంపీటీసీలు మహమ్మద్ రెహాన్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, మాదూరి జ్యోతి రామచంద్ర రావు, గోగు పద్మ సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, జినుకల ప్రభాకర్, మందడి ప్రభాకర్ రెడ్డి, గాదె శోభారాణి, ఉదయ్ రెడ్డి, పున్న రమేష్, ఎండి జమీరుద్దీన్, ఆకవరపు మధుబాబు, ఎండి అక్రమ్, జేల్లా వెంకటేష్, బత్తుల కృష్ణ గౌడ్, శంభాల వెంకటేష్, కొమ్ము శేఖర్, సాల్వేరు లింగం, లెంకల ప్రవీణ్, కోట సుధాకర్, పల్లపు రవి, గంగాపురం శంకర్ ఉన్నారు.

కుక్కల లింగయ్య మృతి పార్టీకి తీరని లోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-సంస్థనారాయణపురం



మండలంలోని వాయిల్లపల్లి గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) సీనియర్ కుక్కల లింగయ్య ఆదివారం రాత్రి అనారోగ్యంతో అకాలంగా మృతి చెందారు. సోమవారం నిర్వహించిన అంత్యక్రియలో ఆ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ కుక్కల లింగయ్య పార్టీకి తీరని ఆయన మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. లింగయ్య ఆకాల మృతి పట్ల కుటుంబానికి సానుభూతి ప్రకటించారు. లింగయ్య ఈ ప్రాంతంలో పార్టీ ఎదుగుదలకు చేసిన కృషిని కొనియాడారు.అంత్యక్రియలో పాల్గొన్న వారిలో సిపిఐఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, దోనూరు నర్సిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జి శ్రీనివాసచారి, సీనియర్ నాయకులు దొంతవాని పెద్దలు, తుమ్మల నర్సిరెడ్డి, కర్నాటి మల్లేశం, అయిత రాజు గాలయ్య, చింతకాయల నరసింహ,గ్రామ సర్పంచ్ జక్కర్తి పాపయ్య, వివిధ పార్టీల నాయకులు వంగూరి సత్తయ్య, శ్రీరాముల నరసింహ, కుక్కల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అహంకారం తలకెక్కి మాట్లాడుతున్న మంత్రి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌను

రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అహంకారం తలకెక్కి మాట్లాడుతున్నాడని ,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి సోమవారం ఘాటుగా విమర్శించారు. జిల్లాలోని గూడూరు గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం ప్రారం భోత్సవంలో మంత్రి సమక్షంలోనే కాంగ్రెస్ కార్యకర్తలు గుండాలు గా ప్రవర్తించి, జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి పై దాడులకు పాల్పడటం పట్లఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి ఏ ఏమైనా చర్యని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. మంత్రిగా పని చేస్తూ, మంత్రి సమాన హెూదా కలిగిన , జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డిని అవమాన పరుస్తూ మాట్లాడటం సరికాదన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం అయితే సహించేది లేదని హెచ్చరించారు. సందీప్‌రెడ్డిపై జరిగిన దాడిపై ప్రజాస్వామిక వాదులంతా ఖండించాలన్నారు. వెంటనే మంత్రి బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు.

రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువగిరి, వంగపల్లి రైల్వేస్టేషన్ల మధ్య గల 248/10-12 ల వద్ద దిగువ లైన్ రైలు పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 40 నుండి 45 సంవత్సరాల వయసున్న ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం రైలు పట్టాలపై లభ్యమైంది. రైలులో నుండి కింద పడి మరణించి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుడు తెలుపు రంగు గీతాల షర్టు, యాష్ కలర్ ప్యాంట్ దరించినట్టు తెలిపారు. కుడి వైపు పొట్టపై, ఛాతీ క్రింద పుట్టుమచ్చలు ఉన్నాయాని, నడుముకు మొలతాడు కలదని రైల్వే పోలీస్ తెలిపారు. ఆచూకీ కొరకు ప్రభుత్వసుపత్రి భువగిరి మర్చురి గది యందు భద్రపర్చ బడినదని, ఎవరైనా వివరాల తెలిసినచో జె కృష్ణ రావు భువనగిరి హేడ్ కానిస్టేబుల్ మొబైల్ నెంబర్ 9848222169, 8712568454 లకు సంచారం అందించాలని కోరారు.

పాడి పరిశ్రమపై దృష్టి సారించాలి

నవతెలంగాణ-రాజాపేట



రైతులు వ్యవసాయతో పాటు పాడి, పరిశ్రమపై దృష్టి సారించి ఆర్థిక పరిపుష్టిని సాధించాలని పేర్కొన్నారు. సోమవారం పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం పారుపల్లి క్యాలెండర్‌ను సోమవారం ఆయన తననివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయంలో సేంద్రియ పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు. అదేవిధంగా వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమపై దృష్టిసారించి అధిక లాభాలు పొంది రైతులుఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. మదర్ డైరీని లాభాల బాటలో తీసుకువచ్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కాలే నరసింహులు , బొందు గుల చిల్లింగ్ సెంటర్ మేనేజర్ మాధవరం శేఖర్, మాజీ చైర్మన్ భూపతి మహేష్ జూకంటి వీరయ్య, కందుకూరి బాలమల్లు, కొజ్జిగ ఉప్పలయ్యమోత్కుపల్లి యాకయ్య, కాలే బిక్షపతి, జూకంటి చిన్న వీరయ్య, భూపతి మహేందర్, వంచనగేషమ్మ, కదారు బాలయ్య, మహిపాల్, ఈశ్వర్, ప్రీతం తదితరులుపాల్గొన్నారు.

'నవభారత్'లో అవగాహనా సదస్సు

నవతెలంగాణ-భువనగిరి



రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణ ఆస్తి జరగడంతో పాటు సమాజానికి కుటుంబానికి తీరని లోటు అని జిల్లా డిటిఓ అధికారి జి రవీందర్ తెలిపారు సోమవారం స్థానిక శ్రీ నవభారత కళాశాలలో రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు లైసెన్సీ లేకుండా వాహనం నడుపరాదన్నారు. అది చట్టరీత్యా నేరమన్నారు. హెల్మెట్ ధరించకుండా వాహనం ఎట్టి పరిస్థితిలోనూ నడుపరాదన్నారు, రాంగ్ రూట్లో వాహనం నడుపకాదన్నారు. చిన్న అజాగ్రత్తనే ప్రాణానికి ముప్పు కలుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఎలాంటి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అది సమాజానికి నష్టం కలిగిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రాన్సిపాల్ సిహెచ్. ప్రభాకర్, వైస్ ప్రిన్సిపాల్ జి. ఎల్లేష్, సంతోష్, నరేందర్ పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగు పై రైతులు అవగాహన

నవతెలంగాణ-రామన్నపేట



ఆయిల్ ఫామ్ సాగు ఎంతో లాభదాయకమని, బహు వార్షిక ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని టిఎస్.ఆయిల్ ఫెడ్ రాష్ట్ర టెక్నికల్ అడ్వైజర్ బి.రాజశేఖర్ రెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని సిరిపురం గ్రామంలో రైతు మేక అశోక్ రెడ్డి ఆయిల్ ఫాం క్షేత్రంలో ఆయిల్‌ఫాం సాగు చేసే రైతులకు తోటల పెంపకం, ఎరువుల యాజమాన్యం, నీటి యాజమాన్యం, అబ్లేషన్ (పూత తీయడం) అనే అంశాలపై రైతులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌ఫాం సాగుపై రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చీడపురుగులు, తెగుళ్ళు, బయో ఫెర్టిలైజర్ ఆవశ్యకత, పరపరాగ సంపర్కానికి దోహదపడే కీటకాల ఆవశ్యకత వాటిని సేకరించుకునే విధానం, గెలల కొనుగోలు కేంద్రాలపై, మార్కెటింగ్, రాయితీల గురించి అంశాలపై వివరించారు. అనంతరం ఆయిల్ ఫామ్ సాగు వివరాలుతో కూడిన వాల్‌పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కో-ఆర్డినేటర్ ఏ.ప్రవీణ్ కుమార్, మండల ఫీల్డ్ ఆఫీసర్ వై.ప్రశాంత్, రైతులు జనార్దన్ రెడ్డి, కట్ట నారాయణ రెడ్డి, సుదేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలంలోని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆలేరు తాసిల్దార్ కి ఇల్లు ఇళ్ల స్థలాలు ఖాళీ ఉన్న ప్లేస్ లో ఇల్లుకు 5 లక్షలు మంజూరు చేయాలని, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దారు శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు జూకటి పౌల్, బొమ్మకంటి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఖాళీగా ఉన్న ఇళ్ల స్థలాల్లో కొత్త ప్రభుత్వం స్థలానికి కొనిచ్చి, ఐదు లక్షల ఇల్లు నిర్మాణానికి మంజూరు చేయాలని, కేంద్ర ప్రభుత్వం పది లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పూర్తయిన డబుల్ బెడ్ రూములు పేదలకు పంచాలని ,ప్రభుత్వ భూములు గురించి పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పుట్టల రత్నం ,రాజయ్య, పారుపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం రూరల్ హెల్త్ ట్రెనింగ్ సెంటర్ బీబీనగర్ ఎమ్స్ వారు మిల్లెట్స్ ప్రమోషన్ కమిటీ ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, రక్తహీనత కలిగిన మహిళలకు చిరుధాన్యాలతోనే ఆరోగ్యంగా ఉంటారనివాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం చిరుధాన్యాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, ఎంపీడీవో సరిత, ఆర్ హెచ్ టి సి ఇన్చార్జి డాక్టర్ గోవింద్ రాజ్, సందీప్, విజయ్,విష్ణున జైన్,సందీప్ ధోలే, నబ్రిత, వైద్య సిబ్బంది ,అంగన్వాడి సిబ్బంది ,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

త్రినేత్ర గ్రాండ్ రెస్టారెంట్ ప్రారంభించిన ప్రభుత్వ

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు-జనగాం బైపాస్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన త్రినేత్ర గ్రాండ్ హెూటల్ ని సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్యత ప్రమాణాలతో వినియోగదారులకు ఆహర పదార్థాలు అందించాలని కోరారు. ఓటల్ నిర్వాహకులకు బీర్ల ఐలయ్య శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ అశోక్, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు బాలరాజు ఆహ్వానితులు పాల్గొన్నారు.

సదా లక్ష్మమ్మకు ప్రముఖుల ఘన నివాళి

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని గోల్లేపెళ్ళికి చెందిన సర్పంచ్ గూడూరు శివశాంత్ రెడ్డి మాతృ మూర్తి సదాలక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందడంతో సోమవారం వారి దశదిన కర్మ సందర్భముగా జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డి లు పాల్గొని ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఫైళ్ల రాజవర్ధన్ రెడ్డి, చెరుకు శివయ్య, తుమ్మల వెంకట్ రెడ్డి, కాటపెళ్లి వెంకలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజలకు చాకలి ఐలమ్మ స్ఫూర్తి

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతో వేరోచితంగా పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తినీ తెలంగాణ ప్రజలంతా కొనసాగించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. యాదగిరిగుట్ట మండలం సైదాపురం సోమవారం, సొంత గ్రామంలో బీర్ల ఐలయ్యకు గ్రామ ప్రజలు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రామంలోని వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ సంఘ భవనాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తనకు పదవి వచ్చిన లేకున్నా సొంత గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అన్నారు. మీ అందరి ఆశీర్వాదం తోటే ఎమ్మెల్యేగా గెలిచాను. పదవికి వన్నె తెచ్చే విధంగా ఆలేరు నియోజకవర్గంను రాష్ట్రంలో ముందు వరుసలో ఉంచి మన గ్రామానికి మంచి పేరు తెస్తానని అన్నారు. కులాలకతీతంగా, మతాలకతీతంగా, పార్టీలకతీతంగా మన గ్రామాన్ని, ఆలేరు నియోజకవర్గంను అభివృద్ధి చేస్తానని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు. ఇప్పుడున్న రజక భవనం చుట్టూ ప్రహరీ గోడ, బిల్డింగ్ పైన రూమ్ వేయిస్తానని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆరోజుల్లో ఏ కులాలు, మతాలు లేనప్పుడే మన జాతిలో పుట్టిన చాకలి ఐలమ్మ వీరోచిత పోరాటం చేసి అందరికీ స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఆ రోజుల్లో ఆయుధాలు లేనప్పుడే ఆమెకు ఉన్నటువంటి ఆయుధం కొంగులో కారంపొడి, ఇంకో చేతిలో రోకలిబండ తో విరోచిత పోరాటం చేసిందన్నారు. ఆస్ఫూర్తితో ప్రజలంతా ముందుండాలి అని అన్నారు. గ్రామ గ్రామాన చాకలి ఐలమ్మ విగ్రహాలను ప్రతిష్టిస్తాను అన్నారు. గ్రామాలను అభివృద్ధి చేసే విషయంలో అన్ని పార్టీల నాయకులు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సైదాపురం సర్పంచ్ బీర్ల శంకర్, ఎంపీటీసీ సెక్రటరీ బీ రోజా, ఉప సర్పంచ్ వెంకటరెడ్డి, మంచాల వెంకట్ రెడ్డి, ఉపేందర్ గౌడ్, కిష్టయ్య, మండల పార్టీ అధ్యక్షులు బాలరాజ్, ముఖ్య మల్లేష్ యాదవ్, సిద్దులు, నర్సింహులు, తోటకూర మమత మల్లేష్, అంజనేయులు పాల్గొన్నారు.



ముగిసిన నియోజకవర్గస్థాయి స్నూకర్ గేమ్స్

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని సూర్యాపేట రోడ్డులో మదార్ స్నూకర్ పాయింట్ లో నియోజకవర్గ స్థాయిలో మూడు రోజులపాటు ఆటలు నిర్వహించినట్లు నిర్వాహకులు ఎస్ కె ఫిరోజ్ సోమవారం తెలిపారు. ఇందులో భాగంగా మొదటి బహుమతి వెంకట్ ద్వితీయ బహుమతి నజీర్ మీర్జా గెలుచుకున్నారు. ఇట్టి బహుమతుల మొదటి దాత బుర్ర జతిన్ జ్ఞాపకార్థం బుర్ర సైదులు, 9వ వార్డు కౌన్సిలర్ ఎస్ కె మదార్ చేతులు మీదుగా అందజేయడం జరిగింది ద్వితీయ బహుమతి దాత కోటమర్తి విద్యాసాగర్ చేతుల మీదుగా గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. తృతీయ బహుమతి దాత కంచుకొమ్ముల శంకర్ చేతుల మీదుగా కిరణ్‌కు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్ కె బైజాన్ ,మోయిన్ ,రఫీ ,ఇమ్రాన్, నవీన్ పాల్గొన్నారు.

సర్పంచులకు సన్మానం

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలంలోని 23 గ్రామపంచాయతీ సర్పంచ్‌లకు సోమవారం ఘనంగా సత్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలోసమావేశ మందిరంలో ఎంపీపీ గోపగాన్ని బాలమణి యాదగిరి గౌడ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. మొదటగా ఐదు సంవత్సరాల కాలంలో సర్పంచుల సేవ అభివృద్ధి పనులపై పలువురు మాట్లాడుతూ వారిని కొనియాడారు. అనంతరం ప్రత్యేక మెమెంటో శాలువా పూలదండతో సర్పంచ్ లను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్ఞానప్రకాశరావు, జెడ్పిటిసి సభ్యులు చామకూర గోపాల్ గౌడ్, ఎంపీ ఓ దినకర్, వైస్ ఎంపీపీ కాయితి శ్రీనివాస్ రెడ్డి, రఘునాథపురం ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, పంచాయతీరాజ్ ఏఈ, మండల పరిషత్ ఉద్యోగులు సిబ్బంది, వివిధ గ్రామాల పెద్దలు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని సర్పంచ్ లను సత్కరించారు. అనంతరం జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీత ఎంపీడీవో జ్ఞానప్రకాశరావును సత్కరించి ప్రశంసించారు.

ఆటవికంగా ప్రవరిస్తున్న మంత్రి కోమటిరెడ్డి

- మంత్రిపై ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఫైర్

నవతెలంగాణ-సూర్యాపేట



మంత్రి హోదాలో ఉండి ఆటవికంగా ప్రవర్తించడం కోమటిరెడ్డివెంకటరెడ్డికే చెల్లిందని మాజీ మంత్రి, శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఎద్దేవాచేశారు. భువనగిరి జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి పై జరిగిన దాడియే ఆయన ఆటవిక ప్రవర్తనకు నిదర్శనమని, ఈదాడిని ఖండిస్తున్నట్టు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రంలో మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్‌కుమార్,బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.జెడ్పీ చైర్మెన్‌పై ఆటవికంగా జరుగుతున్నప్పుడు రక్షించాల్సిన పోలీసులే ఆయన్ను నెట్టి వేయడం దురదృష్టకరమన్నారు.అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డీజీపీని డిమాండ్ చేశారు.మంత్రిహోదాలో ఉన్న కోమటిరెడ్డి సత్ప్రవర్తనతో ఉంటారనుకుంటే అందుకు భిన్నంగా ఆటవికంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు.కోమటిరెడ్డి చేసిన దీక్ష తెలంగాణా కోసం ఎంత మాత్రం కానే కాదని ఆయన తేల్చిచెప్పారు.నాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి కోమటిరెడ్డిని కచ్చితంగా మంత్రి పదవి నుండి తొలగిస్తారని తెలుసుకునే దీక్ష జపం మొదలుపెట్టారని ఆరోపించారు. ఊడి పోయే పదవీకి రాజీనామా చేసి తెలంగాణా కోసం రాజీనామా అన్నట్టుగా నమ్మ పలికే విధంగా త్యాగాల ట్యాగ్‌నుపదేండ్ల నుండి మెడకేసుకుని తిరుగుతున్నాడని ఎద్దేవాచేశారు. వాస్తవానికి తెలంగాణా ఉద్యమ సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ బూట్లు నాకుతూ పదవులు కాపాడుకునేందుకు ప్రసన్నం చేసుకున్న చరిత్ర కోమటిరెడ్డిదని ఘాటుగా విమర్శించారు. అంతెందుకు తాజాగా వచ్చిన మంత్రి పదవి కుడా రేవంత్‌రెడ్డి బెడ్ రూమ్ లోకి పోయి కాళ్ళ మీద పడితేనే వచ్చిందన్నారు.గులాబీ బాస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ల గురుంచి మాట్లాడే నైతికత కోమటిరెడ్డికి లేదన్నారు.20 ఏండ్లుగా అధికారంలో ఉన్న కోమటిరెడ్డి జిల్లాకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు.హామీల అమలుకు ప్రజలు నిలదిస్తుంటేనే అసహనంతో కోమటిరెడ్డి ఆటవికంగా ప్రవర్తిస్తున్నాడని దుయ్యబట్టారు.రైతు బంధు అడిగితే చెప్పులతో కొట్టండి అన్న నోరే అధికార పక్షాన్ని నిలదీస్తే తట్టుకోలేక విపక్ష ప్రజాప్రతినిధులను నెట్టడంటూ పోలీసులను పురమాయించే దాకా వెళ్లిందంటూ కాంగ్రెస్ పాలన ఎటుపోతుందో నన్నది అర్థమవుతుందన్నారు.



గ్రానైట్ లీజు రద్దు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

తిరుమలగిరి మండల పరిధిలోని తొండ గ్రామ పరిదిలో గల సర్వే నెం. 98 ప్రభుత్వ భూమిలో 4.57 హెక్టర్స్ భూమిని పటేల్ గ్రానైట్స్ కంపెనికి ఇచ్చిన లిజ్ అగ్రిమెంట్ రద్దు చేయాలని గ్రామ సర్పంచ్ నెమరుగొమ్ముల వెంకటశాతవాహనరావు కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో గ్రామస్థులతో కలిసి జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావును కలిసి వినతీపత్రం అందిచింన ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీకి, గ్రామ ప్రజలనుఎలాంటి సమాచారం లేకుండా 2018లో అప్పటి తిరుమలగిరి మండలం తహశీల్దార్ సిహెచ్ విజయ్ కుమార్ గిర్దవార్, సర్వేయర్ కలిసి పంచనామా చేయకుండా స్వంత నిర్ణయంతో 'పటేల్ గ్రానైట్స్ కంపెనికి ఎన్‌వోసీ మంజూరు చేశారని తెలిపారు. సుమారు 5 సంవత్సరాల తరువాత ప్రస్తుతం గ్రానైట్ తొవ్వకాలకు అనుమతి ఇచ్చారని, ప్రస్తుతం ఆ సర్వే నెంబరులో దేవుని గుడి, రైతు వేదిక, డంపింగ్ యార్డ్, క్రీడా ప్రాంగనం, మోగా పకృతి వనం పశువుల సంత, ఐకేపి కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని, వీటికి విగాతం కలుగే అవకాశం ఉన్నందున ,గ్రామ ప్రజలందరం కలసి గ్రామ సభలో పటేల్ గ్రానైట్స్ కంపనీకి ఇచ్చిన లీజు రద్దు చేయలని తిర్మాణం చేయటం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.



నులిపురుగుల నివారణా కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో నులిపురుగుల నివారణ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నులిపురుగుల నివారణ కార్యక్రమం పై ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక తో కలిసి మాట్లాడారు.అన్ని అంగన్వాడీలు, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలు అలాగే కళాశాలలో నులిపురుగుల నివారణ కార్యక్రమం చేపట్టాలని సూచించారు. జిల్లాలో 2 లక్షల 13 వేలకు పైగా పిల్లలు ఉన్నారని ముఖ్యానంగా ఒకటి నుండి రెండు సంవత్సరాల పిల్లలకు సగం మాత్రను ఫొడర్ చేసి అందించాలని అలాగే రెండు నుండి మూడు సంవత్సరాల పిల్లలకు ఒక మాత్రను ఫొడర్ చేసి అందించాలని తదుపరి 3 సంవత్సరాల పైబడి 19 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్రను అందించాలని సూచించారు. అన్ని మండలాలు, మున్సిపాలిటీలలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఫిబ్రవరి 12న కార్యక్రమం చేపట్టాలని అలాగే ఆరోజు అందుబాటులో లేని పిల్లలకు 19వ తేదీన మళ్ళీ కార్యక్రమం చేపట్టి విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో డా. కోటాచలం, డీఐఓ డా. వెంకటరమణ, డీడబ్ల్యూఓ జ్యోతిపద్మ, డీఈఓ కృష్ణయ్య సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



నవతెలంగాణ-నాగారం

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చల్లా తేజ అన్నారు.సోమవారం మండలపరిధిలోని పసునూరులోని మోడల్‌స్కూల్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు వార్షిక పరీక్షలకు ఉపయోగపడే ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్,క్రికెట్ కిట్లను అందజేశారు. అదేవిధంగా పసునూరు, శాంతినగర్ గ్రామాలకు చెందిన యువకులకు క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో రాణించి ఉత్తమ ప్రతిభను కనబర్చాలన్నారు.అనంతరం శాంతినగర్ కాంగ్రెస్ మాజీ వార్డు సభ్యులు షేక్ కరీమ్ (80) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తోడుసు లింగయ్య యాదవ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్‌వలి, యూత్ ప్రధాన కార్యదర్శి షేక్‌అక్బర్ బాషా,నూతనకల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుఅశోక్‌యాదవ్,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కుంట రమేష్, పసునూరు జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు రాంబాబు,కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగెడు అధ్యక్షులు పొదిల హనుమంతు, షేక్ జాన్,మల్లెపాక ప్రవీణ్,హుస్సేన్ సైదులు,షేక్ ఖమల్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల పట్ల అవగాహన కలిగి ఉండాలి

- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండాగె

నవతెలంగాణ-భువనగిరిరూరల్



ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే ప్రజలను కోరారు. సోమవారం సాధారణ ఎన్నికలు లోక్ సభ -2024లో భాగంగా ఈవిఎం, వివిప్యాట్ యంత్రాలపై అవగాహన కలిగించడానికి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఈవీఎం ప్రదర్శన కేంద్రాన్ని అయన ప్రారంభించారు. కలెక్టరేట్ కార్యాలయానికి పని మీద వచ్చే ప్రజలు ఈవీఎం ప్రదర్శన కేంద్రంలో ఓటింగ్ యంత్రాల పనితీరు పట్ల అవగాహన పొందాలని కోరారు. అంతకుముందు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల గోదామును తెరచి అవగాహన కార్యక్రమం నిమిత్తం అవసరమైన ఈవీఎం, వివి ప్యాట్, కంట్రోల్ యూనిట్లను తీసుకొని చెక్ చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ ఏ భాస్కర్ రావు, కాంగ్రెస్ పార్టీ నుండి సయ్యద్ ముల్తాన, సోమా రవీందర్ రెడ్డి, కె నాగరాజు, బహుజన సమాజ్ పార్టీ నుండి బట్టు రామచంద్రయ్య, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరా చారి, ఎలక్షన్ డిటి శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం దూది వెంకటపురం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రాలు, దేశాలు సంపూర్ణంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే స్థానిక సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి ప్రణాళికాబద్ధంగా పనులు చేయాలని అన్నారు. గ్రామాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు గ్రామాలు, గ్రామాలలోని నివసిస్తున్న యువత మీద ఆధారపడి ఉందని తెలిపారు. వెంకటాపురం గ్రామాన్ని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని తెలిపారు. గ్రామస్తులు ఆయనను శాలువాలతో, పూలమాలలు, బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వసపరి ధనలక్ష్మి విష్ణు, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, ఎంపీటీసీ ఎర్రోళ్ల స్వరూప బాబు, రఘునాథపురం ఎంపీటీసీ బుడిగ రేణుక పెంటయ్య గౌడ్, మహేందర్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సత్యనారాయణ, న కీర్త కనకరాజు, మంగ సత్యనారాయణ,మంగ కృష్ణ,వస్పరి రవి, సుధాకర్, ఐలయ్య, ఇంజ నరేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచులనే పర్సన్ ఇన్‌చార్జిలుగా నియమించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



సర్పంచ్ల స్థానంలో సర్పంచ్లనే పర్సన్ ఇన్చార్జిలుగా నియమించాలని కోరుతూ చౌటుప్పల్ మండల సర్పంచ్ల ఫోరం ఆధ్వర్యంలో సోమవారం జాతీయ రహదారిపై రాస్తారోకో ధర్నా నిర్వహించారు.సర్పంచ్ల పదవి కాలం ఫిబ్రవరి 1 తేదీన ముగియడంతో సర్పంచ్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు.చౌటుప్పల్ మండల సర్పంచ్ల ఫోరం సంఘం అధ్యక్షులు మునగాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించి సర్పంచ్ లోని పర్సన్ ఇన్చార్జిలుగా నియమించాలని కోరారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం సర్పంచ్లు అప్పులు తీసుకొచ్చి సర్పంచుల ప్రాణాలతో గవర్నమెంట్ చెలగటం ఆడుతుందని దుయబెట్టారు. మా బిల్లులు చెల్లించింతవరకు మమ్మల్ని పర్సనల్ ఇన్చార్యులుగా నియమించాలని గతంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కలిసి సమస్యలు చెప్పుకోవడం జరిగిందని వారు చెప్పారు. గ్రామపంచాయతీ సర్పంచ్ల ఎన్నికల జరిగేంతవరకు సర్పంచ్లనే పర్సన్ ఇన్చార్జిగా నియమించాలని సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు మునగాల ప్రభాకర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,కొలను శ్రీనివాస్ రెడ్డి,ఎలువర్తి యాదగిరి,బాతరాజు సత్యం,బూరుగు విజయలక్ష్మి, వేణుగోపాల్ గౌడ్,చిన్నం లావణ్య,రమేష్ గౌడ్,బచ్చు రామకృష్ణ, నరసింహ నాయక్,భూలక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆలోచింపజేసిన సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-చివ్వెంల

మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ ధరావత్ కుమారిబాబునాయక్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈసర్వసభ్య సమావేశం అందర్ని ఆలోచింపజేసే సమావేశంగా నిర్వహించబడడం ప్రజాప్రతినిధులను, మంత్రముగ్దుల్ని చేసింది.సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వంలో పదేండ్లు మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి పాల్గొనడం విశేషం. ఎన్నడు సర్వసభ్య సమావేశాలలో పాల్గొని మాజీ మంత్రి సర్వసభ్య సమావేశానికి వస్తున్నాడని తెలుసుకొని ఐదేండ్లలో లేని ఆర్భాటం , హడావిడి చేసి అధికారులు హడలెత్తించారు.గత సర్వసభ్య సమావేశాలలో చుట్టపు చూపుగా వచ్చి మొహం చూపించి వెళ్లిపోయిన ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే రావడంతో సమావేశం చివరి వరకు ఉండడం,హడావుడి చేయడం ఆశ్చర్యంగా కనిపించింది.సమావేశంలో 21 శాఖలకు సంబంధించి అజెండా అంశాలు ఉన్నప్పటికీ ఐదారు శాఖల నివేదికలను సమావేశంలో చదివి వినిపించినట్లు, సమాచారం.. సమావేశానికి హాజరైన తమ నివేదికలను సభలో చదవడానికి అవకాశం ఇవ్వకపోవడం పట్ల అధికారులు గుసగుసలాడుకున్నారు. మిగతా శాఖల సంగతి ఏంటని అడిగే ప్రజా ప్రతినిధులు లేకపోవడం విశేషం. ప్రజా సమస్యలపై చర్చ జరగాల్సిన సర్వసభ్య సమావేశంలో ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని ఆరోపణలు వినిపిస్తున్నాయి . సమావేశం మొత్తంలో అధికారులు ప్రస్తుత ఎమ్మెల్యే మెప్పుకోసం విశ్వప్రయత్నాలు చేయడం ప్రతి ఒక్కర్ని ఆశ్చర్యానికి గురి చేసింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో గతంలో ఎన్నడూ జరుగని అభివృద్ధి బీఆర్ఎస్ హయాంలో జరిగిందని పేర్కొన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గ్రామాలలో శాశ్వతంగా గుర్తుండేలా జరిగిన అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పనితీరు అమోఘమని కొనియాడారు.దేశంలో ఏ అవార్డు ప్రకటించిన తెలంగాణకు వరించిన అవార్డులే దీనికి నిదర్శనమన్నారు. అనంతరం మరో రెండు రోజుల్లో పదవీకాలం పూర్తవుతున్న సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులను ఎమ్మెల్యే సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధరావత్ కుమారి బాబునాయక్, జెడ్పీటీసీ సంజీవనాయక్,వైస్ఎంపీపీ జీవన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ సుధీర్ రావు,ఎంపీడీవో లక్ష్మీ, ఎంపీఓ గోపి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట మండల కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయ నాయకులు ఎమ్మెల్యే వీరేశంను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూతబడిన పాఠశాలలన్నిటిని పునః ప్రారంభిస్తామని, ప్రకటించడం పట్ల ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ పక్షాన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కట్ట మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి జనపాల కిషన్, రామన్నపేట సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి సిరిగిరెడ్డి మల్లారెడ్డి, ఎండి రెహన్, ఎండి జమీరుద్దీన్, జెల్లా వెంకటేశం, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ సబ్ సెంటర్ కోసం కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-చండూరు

చండుర్ మండల పరిధిలో మరో పర్మినెంట్ ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని సోమవారం ప్రజావాణిలో అడ్వకేట్ బొమ్మరగొని కిరణ్ ఫిషర్ కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఒకటే ఆధార్ సెంటర్ వర్క్ చేయడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని, ఆధార్‌ల్లో మార్పులు చేర్పులు చేయాలన్నా రోజులు వేచి చూడాల్సి వస్తుందని అన్నారు. మున్సిపల్ పట్టణానికి ఒకటే ఆధార్ ఉండటం వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వేంటనే మరో సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. అయన వెంట రఘుమరెడ్డి, రాజు, మారుతి, శివ, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కూరెళ్లకు సన్మానం

నవతెలంగాణ-రామన్నపేట

ప్రముఖ కవి, అభినవ పోతన డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల పద్మశ్రీ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ సోమవారం మండలంలోని వెల్లంకి గ్రామంలో ఆయనను ఘనంగా సత్కరించారు. టీఎస్ యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్, అనుబంధ పుస్తకాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అనిల్ కుమార్, రామన్నపేట మండల కమిటీ ప్రధాన కార్యదర్శి మంకాల కుమారస్వామి, ఉపాధ్యక్షులు టేకుల మల్లారెడ్డి, సిరిషాల కృష్ణయ్య, గోవర్ధనా చారి పాల్గొన్నారు.

సర్పంచులకు ఆత్మీయ వీడ్కోలు సన్మానం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండల ప్రజాపరిషత్ సోమవారం, ఎంపీపీ చీర శ్రీశైలం అధ్యక్షతన సర్పంచులకు ఆత్మీయ వేడుకలు సన్మానమును నిర్వహించారు. సర్పంచులు ఐదు సంవత్సరాలు పడిన కష్టాలు వారు వారి వారి గ్రామాలను అభివృద్ధి చేసిన తీరును వివరించారు. ప్రభుత్వం తరపున ఏ పథకం వచ్చినా అమలు చేసేది గ్రామస్థాయిలో మొదటిగా సర్పంచ్ అని, ప్రజల కష్టాలు తెలుసుకొని వారికి అవసరముగు మౌలిక వసతులను గ్రామస్థాయిలో కల్పించామని తెలిపారు. మౌలిక వసతుల సదుపాయాల కొరకు ప్రభుత్వంతో కొట్లాడి నిధులు తీసుకొచ్చి ఎన్నో రకాలుగా గ్రామ అభివృద్ధికి కృషి చేశామని సర్పంచులు భావోద్వేగంతో జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం సర్పంచ్ లను శాలువాలతో సన్మానించి, షీల్డ్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తోటకూరి అనురాధ బీరయ్య, ఎంపీడీవో ప్రభాకర్ రెడ్డి, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, ఎంపీఓ చంద్రశేఖర్, సర్పంచులు భీమగాని రాములు, తోటకూరి బీరయ్య, మొగిలిపాక తిరుమల రమేష్, తెల్జూరి శ్రీశైలం, బీర్ల శంకర్, ఈదులకంటి భాస్కర్, నమిలే రాజ్యలక్ష్మి రామచందర్, సిరికొండ సత్యనారాయణ, భైరగాని చిన్న పుల్లయ్య, కానుగు కవిత బాలరాజ్, ఎంపిటిసిలు కర్రె విజయ వీరయ్య కోఆప్షన్ సభ్యులు ఎండి యాకూబ్, ఎర్ర పోచయ్య కాల్నె ఐలయ్య, ఎడ్ల సుగుణమ్మ రాంరెడ్డి, రేపాక మౌనిక, కొక్కలకొండ అరుణ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల ఎస్సైగా సైదాబాబు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల ఎస్సైగా పనిచేస్తున్న ఇరుగు రవి సోమవారం నల్లగొండ విఆర్‌కు బదిలీ అయ్యారు. అక్కడ పనిచేస్తున్న డి సైదాబాబు చిట్యాల ఎస్సైగా సోమవారం బాధ్యతలు చేపట్టారు.సైదాబాబు గతంలో చిట్యాల ఎస్సైగా పనిచేశారు .చిట్యాల నుండి మర్రిగూడెం, నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సైదాబాబుకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆగిపోయిన రోడ్డు పనులను ప్రారంభించాలి

నవతెలంగాణ-చండూరు

చండూర్ మున్సిపాలిటీలో ఆగిపోయిన రోడ్డు విస్తరణ పనులను తిరిగి వెంటనే ప్రారంభించాలని సీపీఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన చండూరులో మాట్లాడుతూ సంవత్సరం కాలం నుండి నత్త నడకన సాగుతున్న రోడ్డు వెడల్పు విస్తరణ పనులు ఆగిపోవడంతో వ్యాపారస్తులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన అన్నారు. రోడ్డు వెడల్పును ప్రభుత్వ జీవో ప్రకారం 100 పీట్లు కచ్చితంగా ఉండే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య, బరిగల వెంకటేష్, గంట రమేష్, దొటి వెంకన్న,చెడుబుద్ధి ఉషయ్య, పల్లె శంకర్, కట్ట వెంకన్న, శీవర్ల లింగస్వామి, తలారి ముత్తయ్య, పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన సోషల్ అడిట్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామ పంచాయతీల గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనుల సామాజిక తనిఖీ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు.13 నెలల కాలవ్యవధిలో చేపట్టిన ఉపాధిహామీ పనులపై గ్రామాల వారీగా సమీక్ష నిర్వహించారు.చిన్న చిన్న లోపాలు తప్ప ఉపాధి హామీ పనులు పారదర్శంగా నిర్వహించినట్లు ఆఫీసర్ నవీన్ తెలిపారు. ఈ 13నెలల పనుల సోషల్ ఆడిట్ పూర్తయిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతిలక్ష్మీ, డీపీఓ వేణుగోపాల్‌రావు అంబుడ్స్‌మెన్ గోరి, ఏపీఓ గౌతమి పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రూరల్ ఎస్సైగా శివకుమార్

నవతెలంగాణ-నల్గొండటౌన్

నల్లగొండ రూరల్ ఎస్సైగా జె.శివకుమార్ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేసిన కంచర్ల భాస్కర్‌రెడ్డి రాచకొండ కమిషనర్‌రేట్‌కు బదిలీ అయ్యారు. శివకుమార్ నల్లగొండ వన్ టౌన్ ఎస్సైగా పనిచేస్తూ రూరల్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

నేడు సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌ల పదవీకాలం తేది 01.02.2024 న పూర్తి అవుతున్న నేపథ్యంలో, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గంధమల్ల అశోక్ అధ్యక్షతన తేది 30 మంగళవారం ఉదయం 11 గంటలకి గౌరవ సర్పంచ్ లకి వీడ్కోలు సమావేశం ఏర్పాటు ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు, ఆలేరు పట్టణంలో సోమవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. జడ్పిటిసి, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, పత్రిక మరియూ ప్రింట్ మీడియాకి సన్మాన కార్యక్రవం చేయనున్నట్లు తెలియజేశారు.

ఇండ్లు లేని పేదలకు ఇంటిస్థలం, ఆర్థికసాయం

నవతెలంగాణ-రామన్నపేట

ఇంటి స్థలం లేని పేదలకు 120 గజాల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో కనీసం ఇంటి స్థలం లేక ఉన్నా కట్టుకునే స్తోమత లేక అనేక మంది పేదలు నీడ లేక ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు నిరుపయోగంగా ఉండి అన్యాక్రాంతం అవుతున్నా కనీసం ఇంటి స్థలం ఇవ్వడానికి ప్రభుత్వానికి స్పందించకపోవడం శోచనీయమన్నారు. దరఖాస్తులు స్వీకరించి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటికి సర్వే చేయలేదన్నారు. వెంటనే దరఖాస్తుల ఆదారంగా క్షేత్ర స్థాయి పరిశీలన చేసి పేదలకు ఇండ్ల స్థలాలు, ఇంటి ఆర్థిక సాయం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మెడబోయిన శ్రీనివాస్, నాయకులు పిట్టల శ్రీనివాస్, శానగొండ వెంకటేశ్వర్లు, నాగయ్య, ఎర్ర రవిందర్, రాము, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దేవాలయం నిర్మాణానికి విరాళం అందజేత

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, శ్రీ కామారాతి బీరప్ప,దేవాలయాలకు గ్రామానికి చెందిన ఎలబోయిన జంగయ్య లక్ష రూపాయలు విరాళాన్ని గొల్ల కురుమ సంఘం నాయకులకు సోమవారం అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో నిర్మిస్తున్న ఆలయానికి తన వంతు సహాయంగా అందజేసినట్లు తెలిపారు.అనంతరం గొల్ల కురుమ సంఘం నాయకులు శాలువతో ఎల్లబోయిన జంగయ్యను సన్మానించారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం జనవరి 30, 2024 www.navatelangana.com

ఆలిండియా తెలంగాణ రాష్ట్ర జూనియర్ మహిళాకబడ్డీ జట్టుకు ఎంపిక

నవతెలంగాణ-హాలియా

హైదరాబాదులో జరగబోయే ఆలిండియా తెలంగాణ రాష్ట్ర కబడ్డీ పోటీలకు తెలంగాణ జట్టు తరపున జూనియర్ భాగంలో నల్లగొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట వార్డుకు చెందిన షేక్ ఆయేషా, నాదెండ్ల కీర్తి జూనియర్ జట్టుకు ఎంపికకావడం జరిగినది.షేక్ ఆయేషా తెలంగాణ రాష్ట్ర జూనియర్ మహిళ జట్టు కెప్టెన్‌గా ఎన్నిక య్యారు.ఇప్పటివరకు పలు అంతరాష్ట్ర క్రీడా పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరుస్తూ నల్లగొండ జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తెస్తుంది.మున్ముందు జరిగే క్రీడలలో తెలంగాణ రాష్ట్ర జట్టు మొదటి బహుమతి సాధించడంలో తగిన సహా సహకారాలు జట్టుకు అందిస్తానని కోచ్ అన్వర్‌ఖాన్ తెలిపారు.

వ్యవసాయ విద్యార్థులకు గ్రామీణ విజ్ఞానం ఎంత అవసరం

మోతె:వ్యవసాయ విద్యార్థులకు గ్రామీణ విజ్ఞానం ఎంతో అవసరమని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త కిరణ్ కోరారు.సోమవారం స్థానిక రైతు వేదిక లో గ్రామీణ కృషి అనుభవం కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ కు చెందిన లయోలా అకాడమిక్ బీఎస్సీ వ్యవసాయ డిగ్రీ విద్యార్థినులకు గ్రామీణ వ్యవసాయ విధానాలు స్థితిగతులను తెలుసుకోవడానికి గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ కార్యక్రమం ద్వారా అధ్యయనానికి విద్యార్థినులు వచ్చినట్లు రైతులకు తెలిపారు.ఇందులో భాగంగా గ్రామస్తులు తో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించడానికి గ్రామ పటము రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు వెన్ డయాగ్రమ్‌పై చార్టును చిత్రాల రూపంలో ప్రదర్శించి రైతులకు అవగాహన కల్పించారు గ్రామంలోని రైతు వర్గీకరణ జనాభా భౌగోళిక ప్రాంతము నీటి వనరులు వ్యవసాయ దిగుబడులు చీడపీడల నివారణకు రైతులు ఆచరిస్తున్న పద్ధతులను చార్ట్ ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తున్నధికారి వి.మౌనిక విద్యార్థినులు పి.నేహాబట్టు, ఎస్.నేహారెడ్డి, ఆర్.హిమబిందు,కేసుప్రియ, కె.మంజుల టీ.హర్షిత రైతులు కట్ట వెంకటరెడ్డి, ఎస్.మల్లారెడ్డి, ఎస్.ప్రభాకర్‌రెడ్డి,బొడ్డు సాలయ్య, ఉపేందర్‌రెడ్డి గొల్లగోపుల నారాయణ, సుధాకర్‌రెడ్డి, రామాంజనేయులు ,మహిళా రైతులు పాల్గొన్నారు.

అవిశ్వాసానికి హ్యాండ్ ఇచ్చిందెవరు?

- 32 సంఖ్యనే కొంపముంచిందా
- బీజేపీ కౌన్సిలర్ల హైడ్రామా
- పెద్ద తలకాయలు సహకరించారా..!
- క్యాంపులో పావని ఎందుకు లేదు
- చివరికి వీగిపోయిన అవిశ్వాసం

నవతెలంగాణ-సూర్యాపేట



మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మెన్‌లపై అవిశ్వాస తీర్మానం పెట్టినప్పటి నుంచి చివరి వరకు వీగిపోవడంలో దిలీప్ వర్గానికి హ్యాండ్ ఇచ్చిందెవరనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.ప్రధానంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి మున్సిపాలిటీలలోచైర్మెన్లపై అవిశ్వాసాల జోరు కొనసాగుతున్న విషయం తెల్సిందే. ఈ క్రమంలోనే ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మెజార్టీ మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ చైర్మెన్, వైస్‌చైర్మెన్లపై అవిశ్వాసాల తీర్మానాల హోరు సాగింది.ఇక ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఒక్క సూర్యాపేటలో మాత్రమే ఎమ్మెల్యేగా జగదీశ్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించగా.... ఇక్కడి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు మెజార్టీ స్థానాల్లో ఉండడం,కాంగ్రెస్, బీజేపీలకు తగినంత బలం లేనందున ఇక ఇక్కడ అవిశ్వాసం ఉండక పోవచ్చని అందరూ భావించారు.కానీ అనూహ్య రీతిలో బీఆర్ఎస్‌కు చెందిన కొండపల్లి దిలీప్‌రెడ్డి తిరుగుబాటు చేసి తన భార్య 31 వ వార్డు కౌన్సిలర్ నిఖిలను చైర్‌పర్సన్‌గా చేయాలని తలంచి 16 మంది కౌన్సిలర్లతో బయటికి వచ్చారు.అనంతరం ఆయన కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ పటేల్ రమేశ్‌రెడ్డి వర్గీయులు కౌన్సిలర్లతో చర్చించారు. ఇదే కాకుండా వీరికి సంబంధించిన అది నాయకత్వంతో దిలిప్ సంప్రదింపులు జరిపినట్లు ప్రచారం సాగింది.వారి నుండి అవిశ్వాస తీర్మానంపై పూర్తి భరోసా తీసుకొని దిలిప్ 32 మంది కౌన్సిలర్ల సంతకాలు సేకరించి ఈనెల 10 న కలెక్టర్ వెంకట్రావు కు అవిశ్వాస తీర్మానంపై నోటీస్ అందజేసిన విషయం తెల్సిందే. దీనిపై 27 వ తేదీన ఓటింగ్ నిర్వహిస్తామని కలెక్టర్ ప్రకటించారు.ఈ ప్రకటన తర్వాత దిలీప్‌కు ఎవరిచ్చిన భరోసాతోనో తెలియదు కానీ తన వెంట ఉన్న 16 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లను తీసుకొని హైదరాబాద్‌లోని కాస్ట్లీ హోటల్‌లో ఉంచారు.ఇక్కడ మాజీమంత్రి దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశంతో పాటు తదితర ప్రధాన నాయకులు శిబిరంలో ఉన్న వారిని కలిసినట్లుగా ప్రచారం సాగింది. కాగా దిలీప్ శిబిరం తమ వద్ద ఉన్న వారే కాకుండా మరి కొందరు కౌన్సిలర్లను తన వెంట తీసుకెళ్ళేందుకు సూర్యాపేటలో ప్రయత్నాలు చేశారు.ఇది తెలుసుకున్నహ్యాట్రిక్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి తన కౌన్సిలర్లలో చైర్‌పర్సన్,వైస్‌చైర్మెన్లను సూర్యాపేటలోనే ఉంచి మిగతా వారిని ముంబయికి తరలించి జాగ్రత్తపడ్డారు.ఈ క్రమంలో దిలీప్ కు మద్దతుగా ఉన్న పెద్ద తలకాయలో ఒకరు మనకు 32 మంది మద్దతు సరిపోతుందని ఇక వేరే వారికోసం ప్రయత్నాలు చేయాల్సిన అవసరం లేదని...వారు వస్తే కౌన్సిలర్ టిక్కెట్లు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో దిలీప్



పెద్దలపై నమ్మకంతో బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీలకు చెందిన కౌన్సిలర్లలో కొందర్ని సూర్యాపేటలోనే వదిలి మిగతా వారిని తీసుకొని హైదరాబాద్ నుండి ఊటీ అటు నుంచి సేలంలకు తరలించారు.ఇక బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ కౌన్సిలర్లు కొందరూ మాత్రం సూర్యాపేటలోనే ఉండడం గమనార్హం. ఇక అవిశ్వాస తీర్మానానికి గడువు ఒక్క రోజే ఉండడంతో దిలీప్ శిబిరం సేలం నుండి శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఇక చైర్‌పర్సన్ పదవి దక్కడం ఖాయమని ఆనందపడ్డారు.ఈ సమయంలోనే సూర్యాపేటలో మిగిలిన కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్లు హైదరాబాద్‌లోని క్యాంపునకు తరలివెళ్లారు. కాగా ఇక్కడే బీజేపీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు హైదరాబాద్ కు రాగానే వారిని జగదీశ్‌రెడ్డి వర్గీయులు క్యాచ్ చేసి ముంబయికి తరలించారు. దీంతో దిలీప్ శిబిరంలో ఆందోళన వ్యక్తమైంది.వెంటనే వారు తేరుకొని బీజేపీకి చెందిన ప్రధాన నాయకుడి కి హై లెవల్ లో ఫోన్ చేసి వెంటనే ఆ ముగ్గురు కౌన్సిలర్లను తమ శిబిరానికి వచ్చేటట్లు చేయాలని హుకూం జారీ చేసినట్లు తెలుస్తోంది. భయపడిన ఆ బీజేపీ నేత వెంటనే ముంబయిలో ఉన్న తన కౌన్సిలర్లను వెంటనే హైదరాబాద్‌కు రావాలని చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో ఆ కౌన్సిలర్లు గుడికి వెళ్తామని చెప్పి జగదీశ్‌రెడ్డి శిబిరం నుంచి జంప్ అయ్యారు.ఈ పరిణామంతో కంగు తిన్న జగదీశ్‌రెడ్డి వర్గీయులు వెంటనే తేరుకొని సూర్యా పేటలో ఉన్న 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్‌తో మాట్లాడి శుక్రవారం అర్ధరాత్రి ఇంటి నుంచి రాష్ట్రం దాటించారు. ఒక్క నైట్‌లోనే రాజకీయ సమీకరణాలు వేగంగా మారాయి. ఇక పోయిన ముగ్గురు బీజేపీ కౌన్సిలర్లు తిరిగి వచ్చారని దిలిప్ శిబిరం సంతోషపడ్డది.ఇక 27 న ఉదయం తన మద్దతు దారులను తీసుకొని దిలిప్ ప్రత్యేక వాహనంలో సూర్యాపేటకు బయల్దేరుతున్న క్రమంలో సూర్యాపేటలో ఉన్న గండూరి పావని జగదీశ్‌రెడ్డి వర్గీయుల కంట్రోల్‌లోకి వెళ్లినట్లు తెలుసుకొని షాక్‌కు గురయ్యారు. సమయం దగ్గర పడుతున్న టెన్షన్‌లో దిలీప్‌రెడ్డి వెంటనే మరో కౌన్సిలర్ కోసం విశ్వప్రయత్నం చేశారు. కానీ ముందుగానే జగదీశ్‌రెడ్డి తన కౌన్సిలర్లను లక్ష్యదీప్‌లోని సముద్రంలో క్రూయిజ్ షిప్‌లో ఉంచి వారిని నాలుగు రోజుల పాటు సముద్రంలోనే అందుబాటులో లేకుండా చేసి సఫలీకృతులయ్యారు.ఇక దిలీప్ శిబిరం ఒక్క కౌన్సిలర్ కోసం ఎంతో శ్రమించారు.అయినా ఫలితం లేకుండా పోయింది.32 మందిలో ఒక్క కౌన్సిలర్ మిస్‌తో అవిశ్వాసం వీగిపోయి చైర్‌పర్సన్ పదవిని కోల్పోయిన విషయం తెల్సిందే. ఈ 32 సంఖ్య వద్దనే ఫిక్స్ కావడం వారిని నష్ట పర్చినట్లుగా అయింది.ఎక్స్ ట్రా కౌన్సిలర్ల కోసం ప్రయత్నం చేయడంలో అవిశ్వాసాన్ని ప్రెస్టీజీగా తీసుకున్న పెద్ద తలకాయలు విఫలమయ్యాయనే విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి.కనీసం సూర్యాపేటలోనే ఉన్న గండూరి పావని కృపాకర్‌ని కూడా తమ కంట్రోల్‌లో ఉంచుకోలేకపోయారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నమ్ముకున్న పెద్ద తలకాయలో ఒకరు గేమ్ ఆడడం...మరొకరు 32 మంది కౌన్సిలర్లు చాలని డిసైడ్ కావడం...సూర్యాపేటలో మిగిలి ఉన్న గండూరి పావనిని విస్మరించడం లాంటి నెగ్లజెన్సీ స్పష్టంగా కనిపిస్తుంది.ఇంకా వీరి బృందం వెంట అగ్ర నేతల నాయకత్వ పర్యవేక్షణ లేకపోవడం కూడా ప్రధాన లోపంగా కనిపిస్తుంది. ఏదిఏమైనా 17 రోజుల పాటు ఉత్కంఠభరితంగా సాగిన అవిశ్వాస తీర్మానం ఎపిసోడ్‌లో అతివిశ్వాసంతో చైర్‌పర్సన్ పదవి 'చే' జారినట్లుగా విశ్లేషకులు భావిస్తున్నారు.

ఎండిపోతున్న పంటలను కాపాడాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-హాలియా



నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ద్వారా నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి. డిమాండ్ చేశారు. సోమవారం ఎడమ కాల్వ సూరేపల్లి మేజర్ వద్ద జాతీయ రహదారిపై తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మేజర్ కింది గ్రామాల రైతులు రాసారోకో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులు, బోర్లను నమ్ముకొని ఎడమ కాల్వ కింద రైతులు 30 శాతం మంది వరి పంటలు సాగు చేశారన్నారు.నేడవి ఎండిపోయే దశలో ఉన్నాయని తెలిపారు.రైతులు కష్టపడి ఎకరాకు రూ.25వేలు ఖర్చు పెట్టి ఉన్నారని తెలిపారు. చెరువులు,బావులు బోర్లు, కుంటలు పూర్తిగా ఎండిపోయి, భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయినందున సాగర్ ఎడమ కాల్వ ద్వారా తాగునీటి కోసం, సాగునీటి కోసం నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపాలని కోరారు.ఎండిపోతున్న పంటను కాపాడి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. రిజర్వాయర్లు నీటి నిలువ లేదని సాకుతో నీటి విడుదలను ప్రభుత్వం అలసత్వం చేస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు.అనేకమంది అప్పులపలే ఆత్మహత్య చేసుకునే ప్రమాదం ఉందని తెలిపారు. గతంలో ప్రభుత్వాలు ప్రాజెక్టులో 505 టీఎంసీలు ఉన్నప్పుడు కూడా రైతు సంఘం ఒత్తిడితో రైతన్నకి తాగునీటి అందించిన సందర్భాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.ఎడమ కాల్వ కింద ఉమ్మడి నల్లగొండ జిల్లా ఖమ్మం జిల్లాలలో అనేక మంది రైతులు ఎన్నో ఆశలతో రబీ లో వరి పంటలు సాగు చేస్తున్నారని వారబంది గానైనా ఒకసారి నీటిని విడుదల చేసి రైతన్న ఆదుకోవాలని చెప్పి, ముఖ్యమంత్రిని, భారీ నీటిపారుదల శాఖ మంత్రులను కలిసి వినతి పత్రం అందించామని ప్రభుత్వంలో ఇప్పటికి కదలిక లేదని వెంటనే ప్రభుత్వ స్పందించి అధికారుల, స్థానిక ఎమ్మెల్యేల ద్వారా సమస్యలను గుర్తించి పరిశీలించి నిర్ణయం తీసుకొని, నీటి విడుదల చేసి రైతులను, మూగజీవాలను ఆదుకోవాలని కోరారు. ప్రాజెక్టులో సరైన నీటిలో లేకపోతే ప్రాజెక్టుపైన ఉన్న ఆల్మట్టి నుంచి కర్నాటక ప్రభుత్వం సంప్రదించి రైతులను ఆదుకునే ప్రయత్నం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, కూన్ రెడ్డి నాగిరెడ్డి, కేవీపీస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, కందుకూరు కోటేష్, కోమండ్ల గురువయ్య, నలబోతు సోమయ్య, మలికంటి చంద్రశేఖర్, కుంచెం శేఖర్, రైతులు రావుల ముసలయ్య, నర్సింహ, జానపాటి సైదయ్య, సింగడిశెట్టి నాగయ్య, కొండేటి సైదయ్య, రావుల ఆంజనేయులు, కొండేటి నాగయ్య, చారి, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీ హామీలను అమలు చేస్తాం

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-బీబీనగర్

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే అమలు చేస్తామని చెప్పిన ఆరు గ్యారెంటీ ల హామీలను తప్పకుండా నెరవేస్తామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంత్రి పదవి చేపట్టాక మొదటిసారిగా భువనగిరి నియోజకవర్గం మంత్రి రావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ స్థాయిలో మంత్రికి ఘన స్వాగతం పలికారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలో మహాదేవపూర్, గూడూరు, కొండమడుగు, గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. మహాదేవపూర్ లో గ్రామ ఉపసర్పంచ్ దండం ప్రభాకర్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నిర్మించిన బస్ స్టేషన్ ను మంత్రి ప్రారంభించారు. అంతకుముందు గ్రామంలో అతి పురాతన ఆలయం అక్కన్న మాదన్న నిర్మించిన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించినారు. అనంతరం గూడూరు గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని, అలాగే కొండమడుగు గ్రామంలో నూతన పంచాయతీ భవనానం తోపాటు నూతనంగా ఏర్పాటుచేసిన మహాత్మా గాంధీ విగ్రహం, స్వామి వివేకానంద విగ్రహం, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలను ఆవిష్కరించారు, అలాగే పశు వైద్య శాల భవనాన్ని ప్రారంభించినారు. సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తప్పకుండా ఇస్తామని, గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టి పరిస్థితిలో వదిలిపెట్టే లేదని అన్నారు. ఫిబ్రవరి నెలలో మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టునట్లు తెలిపారు. దీంతోపాటు 200 యూనిట్ల లోపు వినియోగించుకునే కుటుంబాలకు ఉచిత కరెంటుకు పథకాన్ని అమలుచేయునట్లు పేర్కొన్నారు. ముందుగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గం ప్రజలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని మంత్రిగారి సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలను తప్పకుండా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు వేణుగోపాల్, గడ్డం బాల్ రెడ్డి, కడెం లతరాజేష్ బాబు, ఎంపిటిసిలు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, టంటం భార్గవ్, జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్, జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, గడ్డం బాలకృష్ణ గౌడ్, నాయకులు టంటం లక్ష్మయ్య, పంజాల వెంకటేష్ గౌడ్, వాసుదేవ రెడ్డి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొండపల్లి నిఖిలపై దాడిని ఖండిస్తున్నాం

- శాంతియుతంగా ధర్నా చేస్తుంటే దాడి చేసిందెవరు
- గండూరి పావని కృపాకర్ భేషరతుగా క్షమాపణ చెప్పాలి
- అసమ్మతి కౌన్సిలర్ల డిమాండ్

నవతెలంగాణ-సూర్యాపేట



శాంతియుతంగా ధర్నా చేస్తున్న కౌన్సిలర్ కొండపల్లి నిఖిలపై చేసిన దాడిని ఖండిస్తున్నామని అసమ్మతి కౌన్సిలర్లు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు.మాజీమంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కోసం 2014 నుంచి నేటి వరకు ఆయన గెలుపు కోసం అహర్నిశలు పనిచేస్తే, కొండపల్లి నిఖిలపై దాడి చేస్తే కనీసం పరామర్శించకపోగా, పార్టీ మారి జగదీశ్‌రెడ్డిని నానా బూతులు తిట్టిన గండూరి పావని కృపాకర్ ఇంటికి పోయి ప్రెస్ మీట్‌లు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కౌన్సిలర్‌లను కలుపుకొని పోతానంటూ దగ్గరుండి దాడి చేయించారని విమర్శించారు. ఇదేనా ప్రజాస్వామ్యం అంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో అవిశ్వాసం పెట్టడం అనేది ఒక భాగమన్నారు.వార్డులలో అభివృద్ధి జరగకనే తాము అవిశ్వాసం పెట్టామని పేర్కొన్నారు.గండూరి పావని కృపాకర్ తమను నమ్మించి మోసం చేశారని పేర్కొన్నారు.వార్డులలో రూ.లక్ష పని చేయాలంటే క్యాంప్ ఆఫీస్ నుంచి ఫోన్ వస్తే తప్ప పని చేయలేని పరిస్థితి ఉందని, అందుకే ఆత్మగౌరం కోసం అవిశ్వాస తీర్మానం పెట్టామని చెప్పారు. ఏరోజైనా కౌన్సిలర్ల అభిప్రాయం తీసుకోలేదన్నారు.హరితహారం, మెడికల్ కళాశాల, రోడ్లలలో బినామీ కాంట్రాక్టర్ల ద్వారా పనులు చేయించి నాణ్యత లేకుండా చేశారని ధ్వజమెత్తారు. ఉద్యమకారులకు ఏనాడూ న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తంచేశారు. సీసీరోడ్లమీద డాంబర్ రోడ్డు వేసిన ఘనత అది మీకే దక్కుతుందని ఆరోపించారు. రెండు మూడు నెలలకే గుంతలమయంగా తయారైందన్నారు. కబడ్డీ పోటీలు పెట్టి పేద ప్రజల కాళ్ళు విరగగొట్టారని, కాళ్లు విరిగిన వారికి న్యాయం జరగలేదన్నారు. కుంభం రేణుక భర్తకు గాయమైతే కనీసం పరామర్శించక పోవడం కౌన్సిలర్ అంటే ఓట్లు, గెలుపు కోసం మాత్రమే వాడుకున్నారని ధ్వజమెత్తారు. గండూరి పావని కృపాకర్ రూ.50 లక్షలకు అమ్ముడుపోయిందని ఆరోపించారు.ఈ సమావేశంలో కౌన్సిలర్లు కొండపల్లి నిఖిల దిలిప్‌రెడ్డి, జహీర్, జ్యోతికర్నాకర్, అన్నపర్తి రాజేష్, అనంతుల యాదగిరిగౌడ్, రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, సిలివేరి శబరినాథ్, కుంభం రేణుక రాజేందర్, ఎలిమినేటి అభినయ్, బచ్చలకూరి శ్రీనివాస్, గండూరి రాధిక రమేష్, లింగానాయక్, లక్ష్మీమకట్‌లాల్, తదితరులు పాల్గొన్నారు.

పక్కా ప్రణాళికతో వెళ్లాలి

- స్టాఫ్ నర్సులకు మౌలిక వసతులు కల్పించండి
- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



జిల్లాలో నూతనంగా నియమించబడిన స్టాఫ్ నర్సుల నియామక పాత్రల అందచేసే కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో ఉండాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ జిల్లా వైద్యాధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా వైద్యాధికారులు, కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆదనవు కలెక్టర్ ప్రియాంకతో కలిసి మాట్లాడారు.నూతనంగా నియమించబడిన స్టాఫ్ నర్సులకు నియామకపత్రాలు అందించే రాష్ట్ర స్థాయి కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈనెల 31న హైదరాబాద్ ఎల్‌బి స్టేడియం లో ఉన్నందున వైద్య శాఖాధికారులు పక్కా ప్రణాళికలు సిద్ధంచేసి ఆదిశగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో 212 మంది స్టాఫ్ నర్సులుగా నూతనంగా నియమించబడినారని, ఈ నెల 31న నియోజక వర్గాలలో మెడికల్ ఆఫీసర్‌లను ఈ కార్యక్రమానికి లైజనింగ్ అధికారులుగా నియమించి నాలుగు నియోజక వర్గాల నుండి బస్సుల ద్వారా హైదరాబాద్‌కు నిర్దేశించిన సమయానికి పంపించాల న్నారు.ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ అందించాలన్నారు .ప్రతిబస్‌లో తాగునీరు తప్పక ఉంచాలని సూచించారు.ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ సురేష్, డీఎంహెచ్ఓ కోటాచలం, డీఎం.రాంపతి, ఏరియాస్పత్రి పర్యవేక్షకులు డా. మురళీధర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శారద, డీపీఓ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



- ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మోటకొండూరు మండలం మాటూరు గ్రామంలో సోమవారం నూతనంగా నిర్మించిన గౌడసంఘ భవనము, గ్రామపంచాయతీ భవనాలను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాటూరు గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. జెడ్పిటిసి పల్లా వెంకటరెడ్డి , వైస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేశం మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు అయిన మోటకొండూరు మండలానికికే చోట అన్ని ప్రభుత్వ కార్యాలయాలు భవనాలు నిర్మించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో వీరాస్వామి, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, నాయకులు జన్నే సిద్దులు, వార్డు సభ్యులు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- సుధా బ్యాంకు ఎండి పెద్దిరెడ్డి గణేష్

నవతెలంగాణ-మిర్యాలగూడ



బ్యాంకు సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని సుధా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ కోరారు సోమవారం స్థానిక మిర్యాలగూడ బ్రాంచిలో ఖాతాదారులు వాటాదారులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలందించేందుకు బ్యాంకు ముందుంటుందన్నారు. వ్యక్తిగత, గృహనిర్మాణం, కారు కొనుగోలుకు ప్రత్యేకంగా రుణాలు ఇస్తున్నామని, ఖాతాదారులు వినియోగించుకోవాలని సూచించారు. బ్యాంకు లాభాల్లో నడిచేందుకు ఖాతాదారులు వాటాదారులు సహకరించాలని కోరారు. ఖాతాదారుల శ్రేయస్సే లక్ష్యంగా బ్యాంకు పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు చైర్మెన్ మీలా సత్యనారాయణ, బ్రాంచి మేనేజర్ నంద్యాల రాజేష్,బ్యాంకు సిబ్బంది, వాటాదారులు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మికులను పనులో పెట్టుకుంటే చట్టరీత్యా నేరం

నవతెలంగాణ-చండూర్

బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే చట్టరీత్యా నేరమని నల్గొండ సబ్ డివిజన్, ఆపరేషన్ స్మైల్ అధికారి ఎస్ఐ శంకరయ్య తెలిపారు. సోమవారం మున్సిపల్ పట్టణంలో పలు షాపులలో దాడులు నిర్వహించారు.అనంతరం కస్తాల క్రాస్‌రోడ్‌లో ఉన్న బైక్ మెకానిక్ షాప్‌లో ఓ బాల కార్మికున్ని గుర్తించి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అప్పజెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండి 19 ఏండ్లు ఉన్న వారినే మాత్రమే తర్వాత పనిలోకి చేర్పించుకోవాలన్నారు. మున్సిపల్ పట్టణంలో పలు బైక్ మెకానిక్ షాప్‌లలో యజమానులకు బాల కార్మికుల వ్యవస్థపై అవగాహన కల్పించారు. ఇటీవల పలు దుకాణాలలో దాడి చేసి ముగ్గురిపై కేసు నమోదు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది నాగేశ్వర్, సైదులు, సతీష్, నాగరాణి, అంజలి తదితరులు పాల్గొన్నారు.

గ్రామపాలనే ధ్యేయంగా పని చేస్తున్న ప్రభుత్వం

- సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర



గ్రామపాలనే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి పని చేస్తున్నారని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి,ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామంలో ఉపాధిపనుల నుంచి రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు.దేశానికి పల్లెలే పట్టుగొమ్మలన్న మహాత్ముడి కలలను సీఎం రేవంత్‌రెడ్డి నిజం చేస్తున్నామని తెలిపారు.బసిరెడ్డి గ్రామంలో నూతన పంచాయతీ భవననిర్మాణానికిగాను గ్రామానికి చెందిన గోన సోమేశ్వర్ రావు స్థలం విరాళంగా ఇవ్వడం అభినందనీయమని తెలిపారు.రాష్ట్రంలో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం కోసం రాజీ లేకుండా నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో సీసీరోడ్లు,డ్రయినేజీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ప్రశాంత వాతావరణం నెలకొని ప్రజలు హాయిగా గడుపుతున్నారన్నారు.ఇదే స్ఫూర్తితో సమస్యలపై దృష్టి సారించి, గ్రామాల అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నరాల కొండయ్య,జెడ్పీ వైస్‌చైర్మెన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, వైస్‌ఎంపీపీ గోన వివేక్‌రావు, ఎంపీడీఓ లక్ష్మి, ఎంపీఓ విజయకుమారి, మాజీ జెడ్పీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి,మాజీ ఎంపీపీ అంతయ్య,కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ చింతల చంద్రారెడ్డి,ఉపేందర్‌రెడ్డి,పగడాల నాగరాజు డీఈ రామాంజనేయులు, ఏఈ రామకృష్ణ, సర్పంచులు నడ్డి లింగయ్య ప్రభావతి, సంజీవరెడ్డి, దండ మనోహర్‌రెడ్డి, కూన్‌రెడ్డి మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్యామ్‌సుందర్ రెడ్డి,తుడుం నరేందర్, నరాల ఇంద్రకిరణ్, రమణ, కిషోర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

గుమ్మడికాయలు కాదు బాబు...సొరకాయలు

- ఉత్తమ్ పద్మావతినగర్‌లో మిద్దెపై కాస్తున్న మెగా సొరకాయలు
- ఒక్కోకాయ 10కిలోల బరువు



నవతెలంగాణ-కోదాడరూరల్

సొరకాయలు సాధా రణంగా ఐదారు కేజీల బరువు ఉంటాయి.కానీ పట్టణంలోని ఉత్తమ్ పద్మావతి నగర్‌లో జర్నలిస్ట్ జూలూరు బసవయ్య అద్దెకుంటున్న నివాసంలో సొరకాయలు విరగకాస్తున్నాయి తీగ మేడ మొత్తం పాకింది. ఒక్కో సొరకాయ సుమారు 10 కిలోలకు పైగా ఉంది. సొరకాయ సైజు చూసి స్థానికులు ఆశ్చర్యపో తున్నారు. సారవంతమైన నేల నిత్యం నీళ్ల పోయడం నాణ్యమైన విత్తనం మొలకెత్తడంతో కాయ సైజు విపరీతంగా పెరిగిందని బసవయ్య పేర్కొన్నారు. కుటుంబసభ్యులు సొరకాయలను తెంపి స్థానికులకు పంపిస్తున్నామని ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18.000 అందజేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించి, కనీస వేతనం రూ.18,000 వేల వేతనం ఇవ్వాలని యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి. గురూజీ అన్నారు.సోమవారం రెండు నెలలు గా ఆశా వర్కర్స్‌కు వేతనం రావడం లేదని చాలా మంది ఆశావర్కర్స్ పేద, బడుగు,బలహీన వర్గాల వారు, ఒంటరి మహిళలు పని చేస్తున్నారని తెలిపారు.వారికి వేతనాలు అందక ఇబ్బంది పడుచున్నారని, వేతనం చెల్లించాలని డిమాండ్‌తో కూడిన వినతిపత్రం కలెక్టర్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ జిల్లా నాయకులు గోపగాని. విజయ, నాతి. జయమ్మ, జక్కుల. అనిత, గుగులోతు. జ్యోతి, మాధవి, ధనమ్మ, రావేల, నూకలక్ష్మి, శారద, విజయ, సంతోష, శోభ, తారమ్మా, రజిత, అంజమ్మ, సునీత, శాంతి, స్వప్న, కళమ్మ, భద్ర, రజిత చైతన్య, స్వరూప, సావిత్రి, సక్కుబాయి.వసంత, ఉమా తదితరులు పాల్గొన్నారు.

ప్రజా అర్జీలపై సత్వరమే స్పందించాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను జిల్లా అధికారులు సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి ఆదనవు కలెక్టర్లు సి.హెచ్.ప్రియాంక, ఏ. వెంకట్‌రెడ్డి కలిసి మాట్లాడారు.మాట్లాడుతూ ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు తప్పక పాల్గొనాలని సూచించారు.జిల్లాలో వచ్చే వేసవి దృష్ట్యా త్రాగునీరు సమస్య ఎక్కడ కూడా ఉత్పన్నం కాకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రజావాణిలో భూసమస్యలకు సంబంధించిన అర్జీలు 26 అలాగే ఇతర శాఖలకు సంబంధించి 41 మొత్తం 67 అర్జీలు అందాయని తెలిపారు. అదేవిధంగా ఈజీఎస్ కింద మోడల్ స్కూల్స్,కేజీబీవీలలో కాంపౌండ్‌వాల్స్, టాయిలెట్స్, డ్రైన్స్ పనులు, నూతన జీపీ భవనాలు, సబ్ సెంటర్ నిర్మాణాలు చేపట్టుటకు సత్వరమే ప్రతిపాదనలు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రియాంకకు అందించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ సురేష్, డీఆర్‌డీఓ పీడీ కిరణ్‌కుమార్, డీపీఓ యాదయ్య డీఈఓ అశోక్, డీఎంహెచ్ఓ కోటాచలం,జిల్లా అధికారులు, సిబ్బంది, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సౌకర్యాలు కల్పించాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు పురపాలక సంఘం, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు మే డే సందర్భంగా వేతనాలు పెంచాలని నూనె, సబ్బులు, బెల్లం ,బట్టలు ఇతర మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ చక్రపానికి పారిశుద్ధ్య కార్మికులు వినతి పత్రం అందజేశారు. ప్రతి నెల 10వ తేదీలోపు వేతనాలు కార్మికుల కాందేలా చూడాలని వినతిలో పేర్కొన్నారు. ప్రణాళిక బద్ధంగా పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ చక్రపాణి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో కందుల రమేష్, కమలమ్మ , యాదమ్మ, శ్రీను, శాంతమ్మ,పద్మ, జయమ్మ, లక్ష్మి, పుష్పలత మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వచ్చేనెల 19న వెల్లంకి గవర్నర్ రాక

నవతెలంగాణ-రామన్నపేట

వచ్చే నెల ఫిబ్రవరి 19 న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ వెల్లంకి గ్రామంలో రాష్ట్ర దాశరధి పురస్కార గ్రహీత, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య నూతనంగా నిర్మించిన ఆచార్య కూరెళ్ళ గ్రంథాలయ భవనమును ఆమె ప్రారంభించనున్నారని విశ్వసనీయ సమాచారం.

చౌటుప్పల్ రూరల్ సిఐగా ఏ.రాములు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా రాములు సోమవారం పదవి బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పనిచేసిన ఎం.మహేష్ కుషాయిగూడ ఎస్ హెచ్ఓ గా బదిలీపై వెళ్లారు. నూతన చౌటుప్పల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.రాములు మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడడంలో,ఫ్రెండ్లీ పోలీసింగ్లో తన బాధ్యతను నెరవేరుస్తానని తెలిపారు. ఫిర్యాదుదారులు ఎవరైనా సరే నన్ను కలిసి సమస్యలు చెప్పుకోవచ్చని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. రాములు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పరామర్శ

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండల పరిధిలోని గొల్లేపల్లి గ్రామానికి చెందిన బొమ్మ మచ్చేందర్ కుటుంబ సభ్యులతో కలిసి ఈనెల 26 వ తేదీన విజయవాడకు దైవ దర్శనానికి వెళ్లి తిరిగొస్తుండగా మిర్యాలగూడ సమీపంలో వీరు ప్రయాణిస్తున్న కారును లారీ వెనుక నుండి డికొట్టడంతో కారులో ఉన్న ఐదుగురు అక్కడిక్కడే మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మిర్యాలగూడకు చెందిన వారు కాగా,ముగ్గురు వలిగొండ మండలం గొల్లేపల్లి గ్రామానికి చెందిన వారు కావడంతో దీంతో వలిగొండ మండలంలోని గొల్లేపల్లి గ్రామంలో విషాద ఛాయలు అమలుకున్నాయి. సోమవారం సాయంత్రం భువనగిరి స్థానిక ఎమ్మెల్యే మృతదేహాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

జంతువుల పట్ల కరుణతో వ్యవహరించాలి

- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జంతువుల పట్ల ప్రతి పౌరుడు కరుణ తో వ్యవహరించాలని వాటికి ఆహారం, తాగునీరు అందించాలని నిబంధనలను విధిగా పాటించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జంతు సంక్షేమ పక్షోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జంతువులు, పక్షులను బలివ్వరాదని అలా చేసినట్లయితే వారు శిక్షార్హులు అవుతారని హెచ్చరించారు. ఈ పక్షోత్సవాల సందర్భంగా నల్లగొండ జిల్లాలో అన్ని పశువైద్యశాలలలో పెంపుడు కుక్కలకు, వీధి కుక్కలకు పంచాయతీల సహకారంతో టీకాలు వేయించాలని



సూచించారు.ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ లు హేమంత్ కేశవ్ పాటిల్, శ్రీనివాస్, జెడి డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ రాజ కొండ రెడ్డి, డాక్టర్ విశ్వేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇంటి స్థలం కేటాయించాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఇల్లు లేని పేదలందరికీ వెంటనే ఇంటి స్థలాలు కేటాయించి, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, పూర్తి అయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలను వెంటనే పంపిణీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం తహశీల్దార్ అంజిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంజయ్య హాజరై, మాట్లాడుతూ ఇల్లు లేని వారందరికీ డబల్ బెడ్రూమ్ ఇల్లు ఇవ్వాలని, ఇంటి స్థలాలు ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి ఐదున్నర లక్షల రూపాయలు ఇవ్వాలని, ఇంటి స్థలాలు లేని వారికి 125 గజాల భూమిని ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఇల్లు లేని పేదలందరికీ ఇల్లు లేని పేదలందరికీ ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పినారని వెంటనే ఇవ్వాలని అన్నారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క ఇల్లు కూడా యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్మాణం చేసి ఇవ్వలేదని విమర్శించారు. అనేకమంది పేదలు ఇండ్లు నిర్మాణం చేసుకునే స్తోమత లేక ఒక్కొక్క ఇంటిలో రెండు మూడు కుటుంబాలు కాపురం చేస్తున్న పరిస్థితి ఉన్నదని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలని, ఇంటి స్థలం ఉంటే నిర్మాణానికి ఐదున్నర లక్షల రూపాయలు ఇవ్వాలని, ఇంటి స్థలము లేకపోతే 125 గజాల స్థలం ఇచ్చి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని, నిర్మాణం చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంపిణీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దయ్యాల నర్సింహ్మా , కొండాపురం యాదగిరి, బొల్లెపల్లి కిషన్, కళ్లెం లక్ష్మినర్సయ్య, పసునాదు నాగరాజు, గంటఎపఆక చంద్రయ్య, ఎల్లయ్య, మైసయ్యలు పాల్గొన్నారు.

ఆర్‌టీసీ ప్రయాణికులకు తృటిలో తప్పిన పెను ప్రమాదం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

హైదరాబాదు నుండి జనగాం వైపు వెళ్తున్న జనగామ ఆర్టీసీ డీపోకి చెందిన బస్సు, హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి కంది గడ్డ స్టేజి వద్ద అతివేగంతో వచ్చి డివైడర్ ఎక్కిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదు నుండి జనగామ వైపు వెళ్తున్న టాటా మినీ బస్ (పవర్ స్టీరింగ్) బస్ నెంబర్ టీఎస్ 27 జెడ్ 0014 వస్తు 40 మంది ప్రయాణికులతో వెళుతుండగా స్టేజి చౌరస్తా వద్ద డ్రైవర్ జంగం సత్తయ్య , రోడ్డుపై ఉన్న చెక్క ముక్కను తప్పించే క్రమంలో పక్క సైడ్ కి తిప్పే క్రమంలో డివైడర్ను ఎక్కినట్లు తెలిపారు. ప్రయాణికులు సంఘటన జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఎలాంటి ట్రాఫిక్ జామ్ జరగకుండా ఎస్సై జి వెంకట శ్రీను పోలీస్ సిబ్బందితో కలిసి హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పర్యవేక్షించారు. ప్రయాణికులకు మనో ధైర్యం చెప్పారు. జనగామ ఆర్టీసీ డిపో మేనేజర్ వెల్దండి జోష్ణ జరిగిన సంఘటన గురించి డ్రైవర్ సమాచారం అందించడంతో వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని ప్రయాణికులను మరోక బస్సు ఎక్కించి పంపించారు. ఎలాంటి గాయాలు కాకుండా ప్రయాణికులు బయటపడ్డారు. జరిగిన ఘటన గురించి బంధుమిత్రులకు ప్రయాణికులు తమ కుటుంబీకులు, బంధువులతో యోగక్షేమాలు తెలియజేస్తూ ఫోన్లలో చర్చించుకున్నారు. ఆలేరు పట్టణం బైపాస్ వద్ద జనగామ వైపు వెళ్లే ప్రయాణికులకు, జనగామ నుండి ఆలేరు పట్టణంలోకి తిరిగి వచ్చే ప్రయాణికులకు జాతీయ రహదారి నిర్మాణం నుండి ఇప్పటివరకు అనేక మందికి రోడ్డు ప్రమాదాలు జరిగి మృత్యువాత పడ్డారు. కందిగంట తండా వద్ద ప్రమాదకరంగా మారిన జాతీయ రహదారిపై ఎలాంటి సూచిక బోర్డులు లేకపోవడంతో పలు ప్రమాదాలు జరిగి వాహనదారులు, ప్రయాణికులు, మృత్యువాత పడ్డప్పటికీ, అనేకమంది ప్రయాణికులకు గాయాలు జరిగి, అవిటి వారు కావడంతోపాటు, గాయాలపాలై ఇబ్బందులు గురవుతున్నప్పటికీ, హైవే జాతీయ రహదారి అథారిటీ అధికారులకు మాత్రం చీమకుట్టినట్లయినా లేదు. వెంటనే ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తూ ఆ చౌరస్తా మూసివేస్తూ నిర్ణయం తీసుకున్నట్లయితే ప్రమాదాల నివారణ కి చర్యలు చేపట్టినట్లు అవుతుంది. పట్టణంలోని సాయి గూడెం స్టేజి వద్ద నుండి పట్టణంలోకి వాహనాలు వచ్చినట్లయితే ప్రమాదాల నివారణ జరుగుతుందని వాహనదారులు తెలియజేస్తున్నారు .

అధికారం అడ్డుపెట్టుకొని అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకోం

నవతెలంగాణ-భువనగిరి

అధికారాన్ని అడ్డుపెట్టుకొని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అడ్డగోలుగా మాట్లాడితే సహించేది లేదని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిలు హెచ్చరించారు. సోమవారం బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి జడ్పీ చైర్మెన్ సందీప్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను వారు ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కేటీఆర్ పై, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి పై,అనుచిత వ్యాఖ్యలు చేయడానికి తీవ్రంగా ఖండించారు. కోమటిరెడ్డి అండతో కాంగ్రెస్ కార్యకర్తలు, పోలీసులు సందీప్ రెడ్డి పై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు సంయమనం పాటించాలని లేనిపక్షంలో ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు సమావేశాలకు ఆహ్వానించవద్దని సూచించారు. రానున్న రోజుల్లో ఇదే పద్ధతి కొనసాగిస్తే బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు నాయకులకు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

భువనగిరిలో విజయం సాధిస్తాం

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఫిబ్రవరి 1వ తేదీ నుండి కార్యాచరణ చేపడుతున్నామని కంచర్ల రామకృష్ణారెడ్డి తెలిపారు. నియోజకవర్గాల వారిగా పార్టీ సమావేశాలు ఏర్పాటు చేసి నాయకులు కార్యకర్తలను సమయుక్తం చేయనున్నట్లుగా తెలిపారు. భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అభ్యర్థిత్వంపై ప్రశ్నించగా పార్టీ అధిష్టానం ఎవరికి టికెట్ ఇస్తే వారిని అత్యంత భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు.బిఆర్ఎస్ పార్టీకే భువనగిరి చైర్మన్ పీఠం.రాబోయే చైర్మన్ ఎన్నికల్లో మాకు పూర్తి మెజారిటీ ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ చైర్మన్ అవుతాడని వారు స్పష్టం చేశారు. పార్టీలో స్వల్ప వివాదాలే తప్ప చైర్మన్ పై అవిశ్వాసం పెట్టి దించడం పెద్ద విషయం కాదు అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన మెజార్టీ సభ్యులు పూర్తి గాపార్టీలోని కొనసాగుతున్నారని పార్టీ సూచించిన వ్యక్తిని చైర్మన్‌గా ఎన్నుకుంటారని తెలిపారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జడల అమరేందర్, సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మాట్లాడుతున్న యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ

వక్ఫ్ భూమి కబ్జా కాకుండా కాపాడాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ పట్టణంలో అన్యాక్రాంతమవుతున్న వక్ఫ్ భూములను కాపాడాలని సోమవారం యాదాద్రిభువనగిరి వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో భూములను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ చౌటుప్పల్ పట్టణంలో సర్వే నెంబర్ 356 లోని 2-6గుంటలు 114సర్వేనెంబర్‌లోని 2-21గుంటల భూమి కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కబ్జా చేయాలని చూస్తున్నారని అనేక రకాలైన తప్పుడు ప్రాంతాలు సృష్టించే ప్రయత్నంలో ఉన్నారని దీనిని పరిరక్షణ వేదిక తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ఈ భూములను యాదాద్రి భువనగిరి జిల్లా వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో పరిశీలించిన అనంతరం ఆర్డిఓ జగన్నాథ రావు సమస్యకు సంబంధించి మెమోరాండం అందజేశారు. వెంటనే పరిష్కరించాలని సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని మెమోరాండం అందజేశారు. దీంతోపాటుగా చౌటుప్పల్ డివిజన్లోని అనేక గ్రామాలలో ఉన్న భూమిని కాపాడాలని ఆ భూములకు హద్దురాళ్ళు ఏర్పాటు చేసి కబ్జాలకు పాల్పడే వారిపై చట్టయితే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విషయాన్ని పరిశీలించిన ఆర్డిఓ సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వేదిక గౌరవాధ్యక్షులు ఎస్కే లతీఫ్ వేదిక కన్వీనర్ మహమ్మద్ పాషా,ఎండి గౌస్,ఎండి రహీం మహమ్మద్,కైఫ్,ఎండి సమీర్ తదితరులు పాల్గొన్నారు.

సాయిధామం ఆశ్రమాన్ని సందర్శించిన పీఠాధిపతులు

బొమ్మలరామారం : బొమ్మలరామారం మండలంలోని పెద్ద పర్వతాపుర్‌లోని సాయిధామం ఆశ్రమాన్ని సోమవారం పీఠాధిపతులు సందర్శించారు.అనంతరం ఆశ్రమంలో జరుగుతున్న సేవా కార్యక్రమాల గురించి సాయిధామం పీఠాధిపతి శ్రీ రామానంద ప్రభూజి వివరించారు.ప్రతి హిందువు సనాతన ధర్మాన్ని గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతులు శ్రీ కమలానంద భారతి, శ్రీహరి తీర్థ స్వామి, భక్తులు పాల్గొన్నారు.

కొండపైకి ఆటోలను అనుమతించాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

కొండపైకి ఆటోలను అనుమతించాలని సోమవారం ఈఓ రామకృష్ణ రావు కు ఆటో కార్మికుల వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులు మాట్లడూతూ గతంలో యాదాద్రి కొండపైకి ఆటోలు నడుపుకొని జీవించే పేదలమని యాదాద్రి దేవస్థానం పునర్నానం తర్వాత గత ప్రభుత్వం 28-03-2022న తమని కొండపైకి అనుమతించకుండా ఆకాంక్షలు విధించడంతో మేము ఉపాధి కోల్పోయాం అన్నారు దీనివల్ల నష్టపోతున్నామని నాటి నుంచి నేటి వరకు శాంతియుతంగా నిరసన దీక్షలు చేపడుతున్నామని నూతన ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ భీర్ల ఐలయ్య మాట ఇవ్వడంతో సమస్యను అర్థం చేసుకొని యాదాద్రి కొండపైకి ఆటోలనుఅనుమతిస్తామని హామీ ఇవ్వడం గతకొంతకాలంగా దీనిపై చర్చ జరుగుతుండడం తమరికి తెలిసిన విషయమే అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేస్తూ 297మందిపేదఆటో కార్మికులఉపాధి కల్పించడంలో భాగంగాదయచేసి గతంలో మాకు ఉన్నట్టుగానేయాదాద్రి కొండపైకి ఆటోలనుఅనుమతించాలని కోరారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు గుండు నరసింహ ,సాయిలు,దేవేందర్ మొగులయ్య, మన్సూర్ పాష, బాలరాజ్, సత్తయ్,య సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ పాపన్న విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల పరిధిలోని చిన్నారి చర్లపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బొమ్మగాని ధర్మ బిక్షం గౌడ్ విగ్రహ ఏర్పాటు కోసం సోమవారం ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి గౌడ సంఘం జిల్లా చైర్మన్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్‌లు భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న జమీందారీ వ్యవస్థాపనకు వ్యతిరేకంగా ఎంతో పోరాటం చేసినటువంటి వ్యక్తి అని ఆయన త్యాగాలను ఏనాటికి మరువలేనివని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ గడ్డం శ్రీరాములు, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, ఆర్ దసురు నాయక్, ఎస్ఐ వీరబాబు, ఆయా మండలాల గౌడ సంఘం అధ్యక్షులు ఈదయ గౌడ్, కుంభం బాలచంద్ గౌడ్, ఈ అంజయ్య, చిన్న మారయ్య, బొడిగ శంకర్ గౌడ్, రమేష్ గౌడ్, తదితర గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

గీతామందిర నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

నకిరేకల్ : గీతా మందిర నూతన కమిటీ వీర్లపాటి జయమ్మ అధ్యక్షతన ప్రమాణస్వీకారం చేసింది. నూతన అధ్యక్షులుగా పబ్బతి వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా కొత్తూరు వెంకటేశ్వర్లు, కోశాధికారిగా వీర్లపాటి కోసల్య జానయ్య ఎన్నికయ్యారు.నూతన కార్యవర్గాన్ని బొల్లం కృష్ణమూర్తి ప్రమాణ స్వీకారం చేయించారు.భవన నిర్మాణ అధ్యక్షులు సోమ సక్కుబాయి, గుండా వెంకటయ్య, మంచుకొండ సోమయ్య, ఉప్పల రమేష్, గుండా అరుణ, వీర్లపాటి అంతయ్య, కందాల శ్రీనివాసరెడ్డి, టేకుల కృష్ణారెడ్డి, గంజి మారయ్య, కురెళ్ల వెంకన్న, సోమాయదగిరి పాల్గొన్నారు .

చిట్యాలలో ఉచిత అంతర్ముఖ యోగా శిక్షణ

చిట్యాలటౌన్ : శ్రీ సత్య సాయి ధ్యాన మండలి వారిచే ఉచిత అంతర్ముఖ యోగా శిక్షణా కార్యక్రమం చిట్యాల పట్టణంలో సోమవారం వీజీయస్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో భిక్షమయ్య గురుజీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యోగా శిక్షకులు సంపత్, బాపురెడ్డి,ఇస్మాయిల్, శ్రీకాంత్,మల్లికార్జున్, నిర్వాహకులు కుర్రెరవి, రేగొండ వేణుమాధవ్,కూరెళ్ల యాదయ్య, సాల్వేరు బాలరాజు తదితరులు పాల్గొన్నారు .

భారీగా వర్షంలా కురుస్తున్న మంచు

పెద్దవూర : నాగార్జున సాగర్ నియోజకవర్గవ్యాప్తంగా తెల్లవారుజామున నుండి మంచు విపరీతంగా కురుస్తుండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.పెద్దవూర మండలం కేంద్రంలో నాగార్జునసాగర్, జడ్చర్ల, గుంటూరు, హైదరాబాద్ జాతీయ రహదారులు పొగమాంచుతో కమ్ముకున్నాయి.ఈ మంచు కారణంగా తెల్లవారుజామున పొలం పనులు కూలీలను తీసుకెళ్లే ట్రాక్టర్లు, స్కూల్ పిల్లల్ని తీసుకెళ్లే బస్సు డ్రైవర్లు, ఆటోలలో వెళ్తున్న వారు ఇతర పనులు మీద తిరిగే వాహనదారులు రహదారి కనబడక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు రోజుల నుంచి భారీగా పొగ మంచు కురుస్తుండడం,పొగ మంచు కురవడం వల్ల ప్రమాదాలు జరగవచ్చని వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాలని అధికారులు తెలిపారు.అలాగే ఆస్తమా వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఈ పొగమంచుకు బయటికి రాకూడదన్నారు.ఒకవేళ వచ్చినా మాస్కులు ధరించాలని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. రోడ్డు కనబడగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

కోమటిరెడ్డి తీరును ఖండించిన కేటీఆర్

- మంత్రి కోమటిరెడ్డి క్షమాపణ చెప్పాలి
- జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడిన కేటీఆర్

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి జిల్లా జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి పై మంత్రి కోమటిరెడ్డి సోమవారం జరిగిన సమావేశంలో దుర్మార్గంగా వ్యవహరించిన తీరు పైన భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి తో ఫోన్లో మాట్లాడారు అధికారం, అహంకారంతో కోమటిరెడ్డి జడ్పీ చైర్మన్ వ్యవహరించిన తీరు ప్రజలు గమనిస్తున్నారన్నారు. అహంకారంతో అడ్డగోలుగా జడ్పీ చైర్మన్ పై దుర్భాషలాడిన మంత్రి కోమటిరెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కోమటిరెడ్డి ప్రజలు, ప్రజాప్రతినిధులు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరి పైన నోరు పారేసుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. మొన్నటికి మొన్న రైతుబంధు అడిగితే రైతులను చెప్పుతో కొట్టమని తన అహంకారాన్ని బయట పెట్టుకున్న మంత్రి కోమటిరెడ్డి, ఈరోజు జిల్లా జడ్పీ చైర్మన్ పై అదే నోటి దురుసు చూపించారన్నారు. ప్రజా పాలన అని ప్రచారం చేసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాప్రతినిధులకు కూడా గౌరవం లేకుండా నియంతృత్వ ధోరణిలో పని చేస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజా ప్రతినిధులపైన కాంగ్రెస్ పార్టీ అరాచకాలను అడ్డుకొని తీరుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ దురహంకారంతో వ్యవహరిస్తే ఊరుకునేది లేదని, బీఆర్ఎస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకునికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డితో కేటీఆర్ ఫోన్లో మాట్లాడారు. పార్టీ అంతా సందీప్ రెడ్డికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీలో ఉన్న కిందిస్థాయి కార్యకర్త నుంచి ఎమ్మెల్యే, ఎంపీ వరకి ఎవరికి ఇబ్బంది ఎదురైనా 60 లక్షల మంది కార్యకర్తల బలగం ఉన్న బిఆర్ఎస్ పార్టీ కుటుంబం భరోసాగా నిలబడుతుందని తెలిపారు. కోమటిరెడ్డి అరాచకపు వ్యవహారంలో గట్టిగా నిలబడి, నిలదీసిన సందీప్ రెడ్డిని కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ పార్టీ ఎంత దుర్మార్గ పూరిత వ్యవహారాలకు దిగినా, ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలు అయ్యేదాకా ఇలాగే కొట్లాడుదామని సందీప్ రెడ్డితో కేటీఆర్ అన్నారు. పోలీసులు వ్యవహరించిన తీరును ఖండించారు.

10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

రాయగిరి పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయులు సోమ సీతారాములు, సంఘ సేవకులు గడ్డం నరసింహారెడ్డి ఆర్థిక సహకారంతో రూ.12 వేల విలువైన స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు అందజేసినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ అండాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల విద్యారంగానికి విలువైన సేవలు అందించడమే కాకుండా ఉద్యోగ విరమణ అనంతరం ఆ సేవలను కొనసాగించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య, ఏం విజయ, ఎల్ అనురాధ, కే భాస్కర్, ఎస్ వేణు, కె హెచ్ ఈ రాణి, ఏం గోపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

డప్పు, చెప్పు వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలి

నవతెలంగాణ-భువనగిరి

డప్పు చెప్పు వృత్తిదారులకు పెన్షన్, పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ ఫిబ్రవరి 29న హైదరాబాదులో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ జిల్లా ఇంచార్జ్ గ్యార నరేష్ సోమవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరి కమాన్ వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మీసాల ఉప్పలయ్య, న్యాయవాది చింతల రాజు, జిల్లా నాయకులు గ్యాదపాక మల్లేష్, బోడ నరేష్, మందుల పరుశరాములు, కొంపల్లి సందీప్ ఆలేరు ,మండల అధ్యక్షుడు అందే సుధాకర్, మండల నాయకులు సిలివేరు అశోక్, ఎర్ర విజయ్, కోట స్వామి దాస్, మహిళ జిల్లా నాయకులు కాశపాక అనిత, చింతల శంకర్ భూపతి కుమార్ పాల్గొన్నారు.

అసెంబ్లీలో జ్యోతిరావు ఫూలే విగ్రహం పెట్టమనడం హాస్యాస్పదం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో డిసిసిబి మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ నేత సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మహాత్మ జ్యోతిరావు బాబు పూలే విగ్రహం అసెంబ్లీలో పెట్టమనడం హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు. ఇటీవలే అసెంబ్లీ స్పీకర్ ను కలిసి కల్వకుంట్ల కవిత అసెంబ్లీ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు బాపు పూలే విగ్రహం పెట్టమని స్పీకర్ ను కలిసి కోరారు. పిల్లల మరి శ్రీనివాస్ నేత మాట్లాడుతూ 9 సంవత్సర కాలంలో మహాత్మ జ్యోతిరావు బాపు పూలే విగ్రహం అప్పుడు కెసిఆర్ కు గుర్తు రాలేదా అని నిలదీశారు.గతంలో 5 సంవత్సరాలు ఎంపీగా ఉన్నప్పుడు పార్లమెంట్లో మహాత్మ జ్యోతిరావు బాపు పూలే విగ్రహం పెట్టమని ఎందుకు కోరలేదని నిలదీశారు.కెసిఆర్ 9 సంవత్సరాల కాలంలో బీసీలను అణగదొక్కి అధికారం పోయాక బీసీ నాటకం ఆడుతున్నారని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో గోశిక రవి, పిల్లలమర్రి యాదగిరి,గుర్రం వెంకటేశం,తడక అమర్ పాల్గొన్నారు.

గొర్రెలైనా ఇవ్వాలి లేదా డబ్బులైనా ఇవ్వాలి

- జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెల కోసం డీడీలు చెల్లించిన గొల్ల కురుమలకు వెంటనే గొర్రెలైనా ఇవ్వాలి లేదా డబ్బులైనా ఇవ్వాలని,గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగించాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భువనగిరిలో గొర్రెల మేకల పెంపందార్ల సంఘం 2024 డైరీని ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ డీడీలు చెల్లించిన గొల్ల కురుమలు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు ఎనభై వేల మంది ఉండగా భునగిరి జిల్లాలో 342మంది ఉన్నారని తెలిపారు. ఒక్క యాదాద్రి భువనగిరి జిల్లాలోనే 342మంది ఒక్కొక్కరు ? 43,750 రూపాయల చొప్పున ? 1,49,62,500 రూపాయలు జిల్లా కలెక్టరు ఖాతాలో జమచేసి గొర్రెల కోసం ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మోత్కూర్ మండల పరిధిలోని దాచారం గ్రామంలోని 26మంది గొర్రెల పెంపకందారులు తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం డీడీలు చెల్లించిన గొల్ల కురుమలందరికీ రైతుబంధు మాదిరిగానే గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు,జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మ,, ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం,జిల్లా కమిటీ సభ్యులు పాక జహంగీర్,గ్రామ సొసైటీ అధ్యక్షులు జమదగ్ని,ననుబాల నరేందర్,మంగపండ్ల మల్లయ్య లు పాల్గొన్నారు.

చలో ఢిల్లీని విజయవంతం చేయండి

నవతెలంగాణ-భువనగిరి

ఫిబ్రవరి 5, 6వ తేదీల్లో జరగబోయే చలోఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ అన్నారు. సోమవారం భువనగిరి అమరవీరుల స్తూపం వద్ద విద్యార్థులతో కలిసి కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో పార్లమెంటు ముట్టడి జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమానికి లక్షలాదిమందిగా తరలిరావాలని కోరారు. బీసీ క్రిమిలేయర్‌ను ఎత్తివేయాలని బడ్జెట్లో బీసీలకు 5లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీ బిల్లుకు మద్దతు అని చెప్పి ఇంతవరకు దాని ఊసే లేదన్నారు. ఈ సమావేశంలో సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, స్టూడెంట్ లీడర్ బద్దం శ్రీకాంత్ రెడ్డి, వట్టెం మధు, పబ్బుల ఎలీషా స్వాతి, రాజేశ్వరి, మమత, సాయి తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

అర్హులైన వారందరికీ ఇండ్లస్థలాలు ఇవ్వాలంటూ భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నిరుపేదలు 2,000 మంది అర్హుల జాబితా నిర్ణయించిన వారికి, అలాగే స్థానికంగా భువనగిరిలో గత 20 ఏండ్లుగా అద్దె ఇండ్లలో ఉంటున్న వ్యవసాయ కూలీలు, ప్లాస్టిక్ సామాన్లు ఏరుకొనే వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అనంతరం ప్రదర్శనగా వెళ్లి కలెక్టర్‌కు లబ్ధిదారుల జాబితాను సమర్పించారు. ప్రదర్శనను సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, లబ్ధిదారులు గొల్ల రాముడు, అల్లేన్న నరసింహులు, గొల్ల గౌరమ్మ, బోయ రాధమ్మ, బోయ రామేశ్వరమ్మ, లక్ష్మీదేవి, సుంకన్న, రాజమ్మ లు పాల్గొన్నారు.